





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 321 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 26 జూలై 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :321 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 26 JULY 2025 PRICE : 5/- RS

*Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur*


## మోదీ ప్రభుత్వం కుట్రతోనే జనగణనను ఆపేసింది



**పెన్ పవర్ డెస్క్:** దేశవ్యాప్తంగా జనగణనతోపాటు కులగణను చేపట్టాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. జనగణనతోనే దేశం ఎక్స్ రే, స్కానింగ్ రిపోర్టు తెలుస్తుంది..సరైన డేటా ఉన్నప్పుడే ఎవరి ప్రాతినధ్యం ఎంతనేది తెలుస్తుందన్నారు. దేశంలో కుల, మత రాజకీయాలు పెరిగాయ్.. మోదీ ప్రజల ప్రభుత్వం ప్రజల మధ్య విద్వేషాలు పెంచుతోంది..

వివరాలు 2లో..

## డ్రైవర్ హత్య, డోర్ డెలివరీ కేసు.. హైకోర్టులో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు చుక్కెదురు

- సుబ్రహ్మణ్యం హత్య కేసులో స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ
- 90 రోజుల్లో ఛార్జిషీట్ దాఖలు చేయాలని ఎస్సీ, ఎస్టీ న్యాయస్థానం ఆదేశాలు
- ఆదేశాలపై హైకోర్టును ఆశ్రయించిన అనంతబాబు



**పెన్ పవర్ డెస్క్:** దళిత యువకుడు, మాజీ డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసు లో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది.

వివరాలు 2లో..

## ప్రజల తలరాతలు మార్చే నాయకుడు చంద్రబాబు

- ఏపీ ముఖ్యమంత్రిపై మంత్రి నిమ్మల పొగడ్తల వర్షం
- తలకాయలు తీసే నేత అంటూ జగన్ పై ఫైర్
- తిరుపతి నియోజకవర్గంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి వ్యాఖ్యలు



**పెన్ పవర్ డెస్క్:** నాయకుడంటే ప్రజల తలరాతలు మార్చే చంద్రబాబులా ఉండాలి కానీ తలకాయలు తీసేలా ఉండకూడదని ఆంధ్రప్రదేశ్ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఈ రోజు తిరుపతి నియోజకవర్గంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుపై పొగడ్తల వర్షం కురిపించారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పై మంత్రి నిమ్మల

వివరాలు 2లో..

## మిథున్ రెడ్డికి ఇంటి భోజనం, అటెండర్ సౌకర్యంపై ఏసీబీ కోర్టులో జైళ్ల శాఖ పిటిషన్

- ఇంటి భోజనం అనుమతించలేమని జైళ్ల శాఖ పిటిషన్
- అటెండర్ సౌకర్యం కల్పించలేమని పిటిషన్‌లో పేర్కొన్న జైళ్ల శాఖ
- కౌంటర్ దాఖలు చేయాలని మిథున్ రెడ్డికి కోర్టు ఆదేశాలు




**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి జైలులో ఇంటి భోజనం అనుమతించలేమని, అటెండర్ సౌకర్యం కల్పించలే మని జైళ్ల శాఖ ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. మద్యం కుంభకోణం కేసులో మిథున్ రెడ్డి అరెస్టైన విషయం తెలిసిందే. జైలులో ప్రత్యేక వసతులు కల్పించాలని కోరుతూ మిథున్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విజయవాడ ఏసీబీ కోర్టు విచారణ జరిపింది. జైలులో ప్రత్యేక వసతుల కల్పనకు కోర్టు అనుమతినిచ్చింది. వెస్ట్రన్ కమోడ్‌తో కూడిన

వివరాలు 2లో..

# కుప్పంలో 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నా

- చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం.. 'బంగారు కుటుంబాల'ను దత్తత తీసుకుంటానని వెల్లడి
- పేదరికంపై చేస్తున్న పోరులో తన కుటుంబ సభ్యులు భాగస్వాములు అవుతారన్న చంద్రబాబు
- పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతుందన్న చంద్రబాబు
- ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలన్న ముఖ్యమంత్రి



**పెన్ పవర్ డెస్క్:** రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు తాను కూడా బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడించారు. కుప్పం నియోజకవర్గంలో 250 కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. పేదరికంపై చేస్తున్న పోరులో తనతో పాటు తన కుటుంబసభ్యులు కూడా భాగస్వాములు అవుతారని తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో పీ4పై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పీ4 లోగో ఆవిష్కరించిన ఆయన.. అధికారులకు వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారు. "పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతోంది. పేద కుటుంబాల సాధికారతే కూటమి ప్రభుత్వం లక్ష్యం. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఎక్కడున్నా వారందరినీ ఈ కార్యక్రమంలో మమేకం చేయాలి. కార్పొరేట్ సంస్థలు కలిసి వచ్చేలా చూడటంతో పాటు సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత జిల్లాల కలెక్టర్లదే. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ ప్రాంతానికే చెందిన ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలి. బంగారు కుటుంబాల అత్యంత ప్రాధాన్యతలపై చేపట్టిన సర్వేను ఆగస్టు 10లోపు పూర్తిచేయాలి. ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను 'మార్గదర్శులు' దత్తత తీసుకునేలా చూడాలి" అని సీఎం ఆదేశించారు. ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోగా.. 57,503 మంది మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. మొత్తం లక్ష్యం నెరవేరాలంటే మరో 2 లక్షల మంది మార్గదర్శుల అవసరం ఉందని తెలిపారు.

వివరాలు 2లో..

## ఏపీ, తెలంగాణ డీలిమిటేషన్ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు




- రెండు తెలుగు రాష్ట్రాల్లో డీలిమిటేషన్‌పై పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేత
- ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం
- నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని 2022లో పిటిషన్ దాఖలు
- ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం విచారణ
- 2026లో మొదటి జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా ఉందని వ్యాఖ్య

వివరాలు 2లో..

## మోదీ విదేశీ పర్యటనలు.. మూడేళ్లలో రూ.295 కోట్ల ఖర్చు

- ఒక్క ఫ్రాన్స్ పర్యటనకే రూ.25 కోట్లు
- ఇటీవలి ఐదు దేశాల పర్యటనకు రూ.67 కోట్లు
- రాజ్యసభలో కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలకు సంబంధించి గత మూడేళ్లలో రూ. 295 కోట్లు ఖర్చయిందని కేంద్ర విదేశాంగ శాఖ తెలిపింది. ఈ మేరకు గురువారం రాజ్యసభలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఒబ్రెయిన్ అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ రాతపూర్వక సమాధానం ఇచ్చారు. ఇందులో మోదీ పర్యటనలకు సంబంధించి ఏ దేశానికి వెళ్లినపుడు ఎంత ఖర్చయిందనే వివరాలను ఆయన వెల్లడించారు. 2021 నుంచి 2024 మధ్య కాలంలో ప్రధాని మోదీ విదేశీ పర్యటనల కోసం ప్రభుత్వ ఖజానా నుంచి దాదాపు రూ. 295 కోట్లు వెచ్చించినట్లు మంత్రి తెలిపారు. ఇందులో ఒక్క ఫ్రాన్స్ పర్యటన (2025) కే రూ. 25 కోట్లు ఖర్చయిందని వివరించారు. 2023 జూన్ లో మోదీ అమెరికా పర్యటనకు రూ. 22 కోట్లు ఖర్చయిందన్నారు. ఇటీవల మోదీ ఐదు దేశాలలో

వివరాలు 2లో..

## రఘునందన్ రావు ఆ విషయంలో ఎందుకు ఒత్తిడి చేయడం లేదు

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కావొద్దని రఘునందన్ రావు కోరుకుంటున్నారని విమర్శ
- బిల్లుకు ఆమోదం తెలపకుండా బీజేపీ నేతలు అనవసర మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం
- రేవంత్ రెడ్డి బీసీ బిడ్డ కాకపోయినా బిల్లు తీసుకు వచ్చారన్న ఆది శ్రీనివాస్



**పెన్ పవర్ డెస్క్:** బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వం, బీజేపీ అధిష్ఠానాన్ని ఎంపీ రఘునందన్ రావు ఎందుకు ఒత్తిడి చేయటం లేదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. బీజేపీ అగ్రకుల పార్టీ అని, బీసీ బిల్లుకు ఆమోదం తెలపకుండా ఆ పార్టీ నేతలు అనవసరమైన మాటలు

వివరాలు 2లో..

## 24 గంటలు, 365 రోజులు భారత్ అప్రమత్తంగా ఉండాలి

- పాకిస్థాన్ ఎలాంటి దుస్సహాసానికి ఒడిగట్టినా మన దళాలు అప్రమత్తంగా ఉండాలన్న సీడీఎస్
- ఆయుధాలు, ఇతర పరిజ్ఞానం గురించి మిలిటరీ అప్‌డేట్‌గా ఉండాలని సూచన
- ఢిల్లీలో జరిగిన డిఫెన్స్ సెమినార్‌లో మాట్లాడిన అనిల్ చౌహాన్



**పెన్ పవర్ డెస్క్:** భారతదేశం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందని, పాకిస్థాన్ ఎటువంటి దుస్సాహసానికి ఒడిగట్టినా మన దళాలు 365 రోజులు, 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. ఢిల్లీలో జరిగిన డిఫెన్స్ సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ, సాంకేతికత అభివృద్ధి చెందిందని, సైన్యం కూడా ఎప్పటికప్పుడు వ్యూహాత్మకత, కార్యాచరణ,

వివరాలు 2లో..

## రాజ్యసభ ఎంపీగా కమల్ హాసన్ ప్రమాణస్వీకారం

- తమిళంలో ప్రమాణం చేసిన కమల్ హాసన్
- జూన్‌లో డీఎంకే కూటమి మద్దతుతో రాజ్యసభ ఎంపీగా కమల్ ఏకగ్రీవంగా ఎన్నిక
- ఆయనతో పాటు విల్సన్, సల్మా, ఎస్.ఆర్. శివలింగం ఎంపీలుగా ప్రమాణం



**పెన్ పవర్ డెస్క్:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా ఐదోరోజు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు ఉభయసభలు సమావేశమయ్యాయి. సభ ప్రారంభం కాగానే ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) పార్టీ అధినేత కమల్ హాసన్ ఎంపీగా ప్రమాణస్వీకారం చేశారు. తమిళంలో ఆయన ప్రమాణం చేశారు. కాగా, జూన్‌లో డీఎంకే కూటమి మద్దతుతో కమల్ రాజ్యసభ ఎంపీగా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. ఆయనతో పాటు డీఎంకే నుంచి పి. విల్సన్, సల్మా, ఎస్. ఆర్. శివలింగం కూడా ఎంపీలుగా ఎన్నికయ్యారు. వారు కూడా తాజాగా ప్రమాణస్వీకారం చేశారు. ఇక, 2018లో ఎంఎన్ఎం పార్టీని స్థాపించిన కమల్ హాసన్... 2021 తమిళనాడులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమికి

వివరాలు 2లో..

## ధవళేశ్వరం వద్ద గోదావరి వరద ఉధృతి..



**పెన్ పవర్ డెస్క్:** తెలుగు రాష్ట్రాలతో పాటు ఎగువన కురుస్తున్న వర్షాలకు గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. వరద ఉధృతి పెరగడంతో ధవళేశ్వరం బ్యారేజీ వద్ద 175 గేట్లను ఎత్తి అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 2,16,300 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేసినట్లు తెలిపారు.

బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో చాలా ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండగా మిగతా చోట్ల కూడా ముసురు వాతావరణం నెలకొంది. రెండు రాష్ట్రాల్లోని వాగులు, వంకలు, నదులకు వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. తూర్పు గోదావరి జిల్లాలో ఎడతెరిపిలేని వర్షాల కారణంగా లంక గ్రామాల్లోకి వరద నీరు చేరింది. రాబోయే మూడ్రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

## ఎడిటర్ వ్యూ

# పవన్ సర్వేలో అదే తేలిందా? ఇలాగయితే కష్టమేనా?

జనసేన అధినేత పవన్ కల్యాణ్ వచ్చే నెల నుంచి పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టనున్నారు. పదవులపైన కూడా క్లారిటీ ఇచ్చే అవకాశముంది. పార్టీ పదవులతో పాటు నామినేటెడ్ పదవుల విషయంలోనూ జనసేనాని కొంత కసరత్తులు చేస్తున్నట్లు సమాచారం. ఇన్నాళ్లు సినిమా షూటింగ్ లలో బిజీగా ఉన్న పవన్ కల్యాణ్ ఇక పార్టీకి 2014 నాటి హైప్ తెచ్చే ప్రయత్నంలో ఉన్నారట. ఇందుకోసం అనేక నియోజకవర్గాలలో సర్వేలు కూడా చేయిస్తున్నారు. తమకు పట్టున్న జిల్లాల్లో కొంత పార్టీని మరింత బలోపేతం చేసిన తర్వాత మిగిలిన నియోజకవర్గాలకు పార్టీని విస్తరించేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారని చెబుతున్నారు. పవన్ కల్యాణ్ తన ఇమేజ్ ఏ మాత్రం తగ్గకుండా చేస్తున్న ప్రయత్నాలు క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలన్న ప్రయత్నంలో ఉన్నారు.

**ప్రభుత్వ నిర్ణయాలను...**

అవసరమైతే ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకించడానికి కూడా సిద్ధమయినట్లు కనిపిస్తుంది. ఇటీవల మీడియాలకు ఇంటర్వ్యూలు ఇస్తూ కూటమిలో అన్ని పార్టీలు సమన్వయంతో కలసి పనిచేస్తున్నాయని చెప్పిన పవన్ కల్యాణ్ రాజధాని అమరావతి భూములు అదనంగా సేకరించే విషయంలో మాత్రం తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టేశారు. రాజధానికి అదనపు భూమిని ఇవ్వడంలో బలవంతం ఏమీ లేదని, ఇష్టపూర్వకంగా ఇస్తేనే ప్రభుత్వం తీసుకుంటుందని, బలవంతంగా మాత్రం తీసుకోదని ప్రభుత్వం తరుపున చెప్పారంటే ఆయన అదనపు భూ సేకరణను వ్యతిరేకించినట్లే కనపడుతుంది. రాజధాని రైతుల్లో నెలకొన్న అసంతృప్తిని ఆయన గమనించి ఈ వ్యాఖ్యలు చేసినట్లు కనిపిస్తుంది.

**ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకతను...**

జనసేన ఎమ్మెల్యేలతో పాటు కూటమి పార్టీల్లోని ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకతను కూడా ఆయన పసిగట్టినట్లు సమాచారం. స్థానికంగా సమస్యలను పరిష్కరించలేకపోతుండటంతో నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేల పనితీరు పట్ల అసంతృప్తిగా ఉన్నారని తెలిసింది. జనసేనకు చెందిన ఇరవై మంది ఎమ్మెల్యేల్లో దాదాపు పదిహేను మంది ఎమ్మెల్యేలపై అసంతృప్తి ఉన్నట్లు సర్వే ద్వారా తేలడంతో వారిని పిలిచి క్లాస్ పీకేందుకు సిద్ధమయ్యారని చెబుతున్నారు. త్వరలోనే ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించి రానున్న నాలుగేళ్ల పాటు కష్టపడి పనిచేసి మంచి మార్కులు తెచ్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు దక్కవన్న హెచ్చరికలు కూడా పవన్ జారీ చేసే అవకాశముందని తెలిసింది. మొత్తం మీద ఆగస్టు నెలలో ఎమ్మెల్యేలకు పవన్ కల్యాణ్ సీరియస్ గానే వార్నింగ్ ఇచ్చే అవకాశముంది.

# ప్రజల తలరాతలు మార్చే నాయకుడు చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

మండిపడ్డారు. తలకాయలు అయినా, మామిడి కాయలు అయినా తొక్కించుకుంటూ పోతున్నాడని ఆరోపించారు. ప్రజల తలకాయలు తీసే నేత జగన్ అంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఏపీలో మళ్లీ జగన్ అధికారంలోకి రాడనే భరోసా ఇవ్వాలని పారిశ్రామికవేత్తలు అడుగుతున్నారని చెప్పారు. పారిశ్రామికవేత్తలను జగన్ అంతలా భయపెట్టాడని ఆరోపించారు.

**స్వల్పకాలంలోనే మంచి ప్రభుత్వమని పేరు..**

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలతో స్వల్ప కాలంలోనే మంచి ప్రభుత్వమనే పేరు తెచ్చుకున్నామని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. తొలి ఏడాదిలోనే 16 వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీ, అన్న క్యాంటీన్లతో రోజుకు 2.5 లక్షల మందికి భోజనం వంటి పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. రాయలసీమలో ఏ ఇరిగేషన్ ప్రాజెక్టు చూసినా గుర్తొచ్చేది ఎన్టీఆర్, చంద్రబాబులేనని చెప్పారు. వైసీపీ నేతలు తమ కక్షలు తీర్చుకోవడానికి, ప్రజలను వేధించడానికే మళ్లీ అధికారంలోకి రావాలని ఆశపడుతున్నారని మంత్రి నిమ్మల ఆరోపించారు.

# ఏపీ, తెలంగాణ డీలిమిటేషన్ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

- మొదటి పేజీ తరువాయి

ఏపీ, తెలంగాణ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజనపై ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ సర్వోన్నత న్యాయస్థానం తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి 2022లో పిటిషన్ దాఖలు చేశారు. జమ్మూకశ్మీర్‌లో పునర్విభజన సమయంలో.. ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం ఈ రోజు విచారణ చేపట్టింది. రాజ్యాంగంలోని 170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలోని సెక్షన్ 26కు పరిమితి ఉందని ఈ సందర్భంగా ధర్మాసనం గుర్తు చేసింది. 2026లో మొదటి జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది. ఇలాంటి వ్యాజ్యాన్ని అనుమతించడం వల్ల మిగతా రాష్ట్రాల నుంచి కూడా నియోజకవర్గాల పునర్విభజనపై పిటిషన్లు వచ్చే అవకాశం ఉందని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. కేంద్రపాలిత ప్రాంతాలతో పోల్చినప్పుడు

రాష్ట్రాలలో డీలిమిటేషన్‌కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉంటాయని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. జమ్మూకశ్మీర్‌పై ప్రత్యేక దృష్టిసారించారన్న వాదనను కూడా ధర్మాసనం తిరస్కరించింది. జమ్మూకశ్మీర్ కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి మినహాయించడం.. ఏకపక్షం, విపక్షం కాదని చెబుతూ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది.

# 24 గంటలు, 365 రోజులు భారత్ అప్రమత్తంగా ఉండాలి

- మొదటి పేజీ తరువాయి

నైపుణ్యాలను మార్చుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఆయుధాలు, ఇతర పరిజ్ఞానం గురించి సైన్యం పూర్తిగా అప్‌డేట్ అయి ఉండాలని సూచించారు. యుద్ధాల గతి మారిపోతోందని సీడీఎస్ వెల్లడించారు. భవిష్యత్తులో దళాల్లో ఇన్ఫో–టెక్‌తో పాటు స్కాలర్ వారియర్స్ కలగలిసి ఉంటారని అనిల్ చౌహాన్ అన్నారు. ఏం జరగబోతున్నా మనం ఎల్లప్పుడూ సన్నద్ధంగా ఉండాలని ఆయన ఉద్ఘాటించారు.

# రాజ్యసభ ఎంపీగా కమల్ హాసన్ ప్రమాణస్వీకారం

- మొదటి పేజీ తరువాయి

మద్దతు ప్రకటిస్తూ.. డీఎంకేకు తమ పార్టీ మద్దతును ప్రకటించారు. ఈ ఎన్నికల్లో కూటమి విజయం సాధించి అధికారంలోకి వచ్చింది. డీఎంకే పార్టీ తమిళనాడులో తమ పార్టీ జెండా ఎగురవేసింది. ప్రస్తుతం తమిళనాడు అసెంబ్లీలో డీఎంకేకు 134 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. దీంతో నాలుగు రాజ్యసభ స్థానాలనూ ఆ పార్టీనే దక్కించుకుంది. పొత్తులో భాగంగా 2025 రాజ్యసభ ఎన్నికల్లో ఎంఎన్ఎం పార్టీకి రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు డీఎంకే నేతృత్వంలోని కూటమి అంగీకరించింది. ఈ నేపథ్యంలో కమల్ హాసన్ రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# కుప్పంలో 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నా

- మొదటి పేజీ తరువాయి

పల్నాడు జిల్లా నుంచి అత్యధికంగా బంగారు కుటుంబాల దత్తత జరిగిందని.. విశాఖపట్నం జిల్లా చివరలో ఉందన్నారు. దత్తత తీసుకున్న కుటుంబాలకు ఆటోమేటెడ్ మెసేజ్ రూపంలో సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తున్నామన్నారు. సోషల్ మీడియా, ఇతర ప్లాట్ ఫామ్‌ల ద్వారా పీ4 కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తలపెట్టిన డిజిటల్ ప్రమోషన్ కార్యకలాపాల గురించి సీఎంకు అధికారులు వివరించారు.

# మోదీ విదేశీ పర్యటనలు.. మూడేళ్లలో రూ.295 కోట్ల ఖర్చు

- మొదటి పేజీ తరువాయి

పర్యటించగా దీనికోసం రూ.67 కోట్లు ఖర్చయిందని తెలిపారు. ఈ ఏడాదిలో మోదీ మారిషస్, సైప్రస్, కెనడా, క్రొయేషియా, ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాలలో పర్యటించారు. అయితే, ఈ దేశాలకు సంబంధించిన ఖర్చులను మాత్రం మంత్రి వెల్లడించలేదు.

# మోదీ ప్రభుత్వం కుట్రతోనే జనగణనను ఆపేసింది

- మొదటి పేజీ తరువాయి

కుట్ర పూరితంగానే మోదీ ప్రభుత్వం జనగణన ఆపేసిందని రాహుల్ విమర్శించారు. తెలంగాణలో కులగణన దేశానికే రోల్ మోడల్ అన్నారు రాహుల్. కాంగ్రెస్ హయాంలో తెలంగాణలో కులగణన విజయవంతంగా నిర్వహించాం.. కులగణన డేటా దేశంలో కేవలం తెలంగాణ సర్కార్ దగ్గర మాత్రమే ఉంది.. తెలంగాణలో ఓబీసీ, ఎస్సీ, ఎస్టీల డేటా ఉంది.. సరైన డేటా ఉన్నప్పుడే ఏదైనా చేయగలమన్నారు రాహుల్ గాంధీ. దళిత, గిరిజనులు అభివృద్ధి చెందొద్దని కుట్ర జరుగుతోందన్నారు రాహుల్ గాంధీ. దళిత, గిరిజనుల నిధులను కేంద్రం దారి మళ్లిస్తోందని ఆరోపించారు. దళిత గిరిజనులను అంటరాని వారిగా చూస్తున్నారు..ఇంగ్లీషును దళిత, గిరిజన విద్యార్థులకు దూరం చేసే కుట్ర జరుగుతోందన్నారు. దళిత గిరిజనుల సంపదను అదానీ , అంబానీలకు దోచిపెడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని అన్నారు రాహుల్ గాంధీ.

ఓబీసీ చరిత్రను %=ూా, దీభూ% అణచివేస్తుందన్నారు రాహుల్ గాంధీ. కేంద్ర బడ్జెట్ లోనూ ఓబీసీ, ఎస్సీ, ఎస్టీలకు అన్యాయమే జరుగుతోందన్నారు రాహుల్ గాంధీ. దళిత ఓబీసీలకు రిజర్వేషన్లలోనూ న్యాయం జరగడం లేదు..దేశంలో ఏ సంస్థలోనూ బడుగు బలహీన వర్గాలకు సరైన ప్రాతినిధ్యం లేదన్నారు.

# మిథున్ రెడ్డికి ఇంటి భోజనం, అటెండర్ సౌకర్యంపై ఏసీబీ కోర్టులో జైళ్ల శాఖ పిటిషన్

- మొదటి పేజీ తరువాయి

ప్రత్యేక గదిని ఏర్పాటు చేయడంతో పాటు ఒక సహాయకుడు, అవసరమైన మందులు, మంచం, దుప్పటి, దిండు, వాటర్ బాటిల్స్, కూలర్, పేపర్, పెన్ను, టేబుల్, ప్రొవిజన్ ఉంటే టీవీని అనుమతించాలని కోర్టు పేర్కొంది.అయితే, జైలులో ఆయనకు ఇంటి భోజనం అనుమతించలేమని ఏసీబీ కోర్టులో జైళ్ల శాఖ పిటిషన్ దాఖలు చేసింది. అటెండర్ సౌకర్యం కల్పించలేమని పేర్కొంది. ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని మిథున్ రెడ్డిని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.

# డ్రైవర్ హత్య, డోర్ డెలివరీ కేసు.. హైకోర్టులో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబుకు చుక్కెదురు

- మొదటి పేజీ తరువాయి

రాజమహేంద్రవరం ఎస్సీ, ఎస్టీ న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ కేసులో తదుపరి విచారణ కొనసాగించవచ్చునని స్పష్టం చేసింది.మూడేళ్ల క్రితం కాకినాడలో సుబ్రహ్మణ్యం హత్య జరిగింది. డ్రైవర్‌ను హత్య చేసిన అనంతరం డోర్ డెలివరీ చేయడం సంచలనంగా మారింది. ఈ కేసులో అనంతబాబు నేరం అంగీకరించినట్లు మీడియా సమావేశంలో అప్పటి ఎస్పీ రవీంద్రనాథ్ బాబు వెల్లడించారు. అనంతబాబును రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి రిమాండుకు పంపించారు. ఆ తర్వాత ఆయన మధ్యంతర బెయిల్‌పై విడుదలయ్యారు.అయితే, తమకు న్యాయం కావాలని, ఈ కేసును సీబీఐతో విచారణ జరిపించి అనంతబాబుపై చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబం కోరింది. ఈ కేసులో న్యాయం చేస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆ కుటుంబానికి హామీ ఇచ్చింది.

మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు, కేసు సమగ్ర దర్యాప్తునకు అనుమతి కోరుతూ ప్రత్యేక దర్యాప్తు బృందం ఇటీవల కోర్టును ఆశ్రయించగా ఎస్సీ, ఎస్టీ న్యాయస్థానం అంగీకరించింది. 90 రోజుల్లో అదనపు ఛార్జిషీట్‌ను దాఖలు చేయాలని ఆదేశించింది. ఎస్సీ, ఎస్టీ న్యాయస్థానం ఆదేశాలను సవాల్ చేస్తూ అనంతబాబు హైకోర్టును ఆశ్రయించగా, ఆయనకు చుక్కెదురైంది.

# రఘునందన్ రావు ఆ విషయంలో ఎందుకు ఒత్తిడి చేయడం లేదు

- మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతున్నారని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కాకూడదని రఘునందన్ రావు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. తమ పీసీసీ అధ్యక్షుడు బీసీ బిడ్డ అని పేర్కొన్న ఆది శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎవరో చెప్పాలని ప్రశ్నించారు. బీసీలకు అధ్యక్ష పదవి ఇవ్వాలని మీ అధిష్ఠానాన్ని ఎందుకు డిమాండ్ చేయడం లేదో చెప్పాలని నిలదీశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు తాము కట్టుబడి ఉన్నామని ఆయన వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో వారికి అన్ని అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు.

రేవంత్ రెడ్డి బీసీ బిడ్డ కాకపోయినప్పటికీ బీసీ రిజర్వేషన్ బిల్లును తీసుకు వచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి రఘునందన్ రావు పాఠాలు చెప్పవలసిన అవసరం లేదని ఆది శ్రీనివాస్ అన్నారు. సామాజిక

న్యాయం అంటేనే కాంగ్రెస్ అని ఆయన పేర్కొన్నారు. బీజేపీ వల్ల కాకపోతే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యాక బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదింప చేసుకుంటామని ఆది శ్రీనివాస్ అన్నారు.

# విజయవాడ, విశాఖపట్నం మెట్రో ప్రాజెక్టులపై మంత్రి నారాయణ కీలక ప్రకటన

### మొదటి దశ పనులను మూడేళ్లలో పూర్తి చేస్తామని వెల్లడి

### విజయవాడ మెట్రోకు రెండు రోజుల్లో టెండర్లు పిలుస్తామన్న మంత్రి

### ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్, సిస్ట్రా, టిప్సా కన్సల్టెన్సీలతో అవగాహన ఒప్పందం

విశాఖపట్నం, విజయవాడ మెట్రో మొదటి దశ పనులను మూడేళ్లలో పూర్తి చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఈ రెండు ముఖ్య నగరాల మెట్రో ప్రాజెక్టులకు నిధుల కేటాయింపునకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో ఇందుకు సంబంధించిన ప్రక్రియ వేగవంతమైంది. మెట్రో ప్రాజెక్టు, పర్యవేక్షణ, సాంకేతిక సహకారంపై కన్సల్టెన్సీలతో శుక్రవారం అవగాహన ఒప్పందం కుదిరింది. మంత్రి సమక్షంలో ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్, సిస్ట్రా, టిప్సా కన్సల్టెన్సీల ప్రతినిధులు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, విశాఖ మెట్రో ఫేజ్ 1లో భాగంగా 46.23 కిలోమీటర్లు పనులకు టెండర్లు పిలిచినట్లు చెప్పారు. ఫేజ్–2లో మరో 30 కిలోమీటర్లు ఉంటుందని తెలిపారు. విజయవాడ మెట్రో రైలుకు మరో రెండు రోజుల్లో టెండర్లు పిలుస్తామని వెల్లడించారు.

# హెచ్‌సీఏ బాధ్యతలు జస్టిస్ నవీన్ రావుకు అప్పగింత

### పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించిన తెలంగాణ హైకోర్టు

### వరుస అరెస్టుల నేపథ్యంలో అసోసియేషన్ పర్యవేక్షణ బాధ్యతలు అప్పగింత

### హెచ్‌సీఏ అక్రమాల కేసులో కొనసాగుతున్న దర్యాప్తు

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఒక కీలక ఉత్తర్వును జారీ చేసింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) పర్యవేక్షణ బాధ్యతలను జస్టిస్ నవీన్ రావుకు అప్పగించింది. హెచ్‌సీఏలో వరుస అరెస్టులు జరుగుతున్న నేపథ్యంలో కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. అసోసియేషన్ వ్యవహారాలను ఇకపై జస్టిస్ నవీన్ రావు పర్యవేక్షిస్తారు. హెచ్‌సీఏ అక్రమాలపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో ఇప్పటికే అధ్యక్షుడు జగన్మోహన్ రావుతో పాటు మరో నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. తాజాగా ప్రధాన కార్యదర్శి దేవరాజ్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. అధ్యక్షుడు జగన్మోహన్ రావు, కోశాధికారి సీజే శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్ కాంటే, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ యాదవ్, ఆ క్లబ్ అధ్యక్షురాలు కవితను అధికారులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. జగన్మోహన్ రావు నకిలీ పత్రాలతో అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు సీఐడీ ప్రాథమికంగా గుర్తించింది. దీనిపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

# టీటీడీకి రూ.20 లక్షలు విరాళం

తిరుపతి పెన్ పవర్ జూలై 25 : తిరుపతికి చెందిన ఎల్వీ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ పి.సి.రాయల్ శుక్రవారం శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించారు. అదేవిధంగా బెంగుళూరుకు చెందిన సుకుమార్ అనే భక్తుడు శ్రీ బాలాజీ ఆరోగ్య వర ప్రసాదిని (స్విమ్స్) పథకానికి రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాతలు తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీలను అందజేశారు. ఈ సందర్భంగా దాతలను అదనపు ఈవో అభినందించారు.



పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

## రైతులను సంఘటితం చేసి... సంఘాలు చేయండి

### పులివెందుల మార్కెట్ యార్డ్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి



**పులివెందుల, పెన్ పవర్ జూలై 25 :** రైతులు తాము పండించిన ఉత్పత్తులను మరింత మెరుగైన ధరలకు విక్రయించేందుకు ఈ – నామ్ (జాతీయ వ్యవసాయ మార్కెట్) వ్యవస్థలో అవకాశం ఉంటుందని ఈ దిశగా పులి వెందుల మార్కెట్ యార్డ్‌లో ఈ నెలలోనే ఈ-నామ్ వ్యవస్థను తీసుకువస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా పులివెందుల మార్కెట్ యార్డ్‌ను ఆకస్మిక తనిఖీ చేసి చీనీ రైతులతో ఈ పంటకు అందుతున్న ధరలు, మార్కెట్‌లో ఎదుర్కొంటున్న సమస్యలు, సంబంధిత అంశాలపై రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించే చీని పంట సంవత్సరంలో రెండు దపాలు మాత్రమే చేతికి అందుతుందని అలాంటి పంటకు సరైన ధర అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. రైతులు పండించే పంటకు గ్రేడింగ్ చేసేందుకు రైతులతో సమావేశాలు నిర్వహించి వారిని సంఘటితం చేసి ఎఫ్‌ఈఓలను ఏర్పాటు చేయాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. పులివెందుల మార్కెట్ యార్డ్ నందు ఇప్పటివరకు గ్రేడింగ్ చేయక పోవడం... ఇతర జిల్లాలలో మరియు ఇతర రాష్ట్రాలలో చీని పంట ధరలను ప్రదర్శించక పోవడం, కంప్యూటరైజ్ చేయక పోవడం, సంబంధిత అంశాలకు సంబంధించి మార్కెట్ అధికారులపై జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. హమాలీలకు ఎంత ఖర్చవుతుంది? రైతులకు నగదు ను ఆన్లైన్ ద్వారా, క్యాష్ రూపంలో అందిస్తున్నారా? పారదర్శకత రాకపోతే బయట నుండి ట్రేడర్లు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయి.. కమిషన్ ఏజెంట్లు నియమ నిబంధనలకు లోబడి పని చేయాలే కానీ సొంత వ్యాపారం అనుకొని చేస్తే సహించేది లేదు... మార్కెటింగ్ శాఖకు సంబంధించి సెక్రటరీ ఏం పని చేస్తున్నాడు? పనిచేయకపోతే జీతం కట్ చేస్తాం.. ఎవరి పని వారు బాధ్యతగా నిర్వర్తించాలి. అంటూ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మార్కెటింగ్ అధికారులతో మాట్లాడుతూ ఘాటుగా స్పందించారు. పులివెందుల మార్కెట్ యార్డ్ అతి పెద్ద మార్కెట్ యార్డ్ అని ఈ నెల నుండి ఈ మార్కెట్ నందు ఈ-నామ్ వ్యవస్థను తీసుకొని వచ్చి ఆన్లైన్ ద్వారా వ్యాపారం జరిగేలా మరియు ఇతర జిల్లాలు ఇతర రాష్ట్రాలలో చీనీ పంట ధరలను డిజిటల్ సైన్ బోర్డుల ద్వారా ప్రదర్శించేలా వెంటనే చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వంద శాతం గ్రేడింగ్ చేయడం ద్వారా నాణ్యమైన పంటకు మెరుగైన ధర అందేందుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయనన్నారు. పారదర్శకతతో వ్యాపారం చేయడం ద్వారా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి ట్రేడర్లు వచ్చి కొనుగోలు చేసేందుకు ఎక్కువ ఆసక్తి చూపుతారన్నారు. ఈ దిశగా మార్కెటింగ్ శాఖ పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రధానంగా రైతులను సంఘటితం చేసేందుకు వ్యవసాయ సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ జెడి రామాంజనేయులు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్రబాబు, పులివెందుల ఆర్డీఓ చిన్నయ్య, మార్కెటింగ్ శాఖ డిడి లావణ్య,ఏడి ఆజాద్ సంబంధిత శాఖల అధికారులు, రైతులు, కమిషన్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.





### డాక్టర్లు అత్యుత్తమ సేవలు అందించినప్పుడే

# సమాజంలో దేవునితో సమానం

### త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి





**తిరుపతి, పెన్ పవర్ జూలై 25 :** డాక్టర్లు నూతన టెక్నాలజీని అంది పుచ్చుకొని ముందుకు వెళ్లాలని, తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాల Alumni అసోసియేషన్ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని త్రిపురా గవర్నర్ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. శుక్రవారం తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాల Alumni అసోసియేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో alumni association ఆర్గనైజింగ్ కమిటీ చైర్ పర్సన్ రాయపు రమేష్ బాబు, ఎస్వీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ రవి ప్రభు తో ముఖ్య అతిథిగా పాల్గొన్న త్రిపుర గవర్నర్ గౌ.ఎన్.ఇంద్రసేనారెడ్డి, మరియు జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్రిపుర రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ.. డాక్టర్లు నూతన టెక్నాలజీని అంది పుచ్చుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. కరోనా సమయంలో అందరము ప్రత్యక్షంగా పాల్గొనలేని పరిస్థితి లో webinar ద్వారా అందరం కలవడం జరిగిందని, రీసెర్చ్ చేసిన తమ పరిశోధనాత్మక పత్రాలను ప్రత్యక్షంగా వారికి సమయం కలిగినప్పుడు వెబినార్ ద్వారా ప్రత్యక్షంగా సమావేశం అయినట్లు సృష్టించి భాగస్వామ్యం అయినా ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. వైద్యరంగం అంటేనే వెలుగు చీకటి రెండు ఉంటాయనీ, మనం వైద్య రంగంలో సమాజం నూటికి నూరు శాతం విశ్వాస పొందలేక పోయిన అత్యుత్తమ సేవలను అవసరమైనప్పుడు వారికి అందించినప్పుడు వారి దృష్టిలో డాక్టర్లు దేవునితో సమానం అవుతారని అని తెలిపారు. డాక్టర్ అంటే దేవునితో సమానం అన్నారు. మనం ఇప్పుడు డిజిటల్ యుగంలో ఉన్నామని అత్యాధునిక నూతన టెక్నాలజీ మన ముందు ఉన్నదని తెలిపారు. ప్రతిరోజు కొత్త అంశాలు, మందులు, పరికరాలు మనకు అందుబాటులోకి వస్తున్నాయని చెప్పారు. 50 సంవత్సరాల కింద చదివిన వైద్యానికి ఇప్పటికీ వైద్యానికి చాలా తేడా ఉందని అన్నారు. రోబోటిక్ యుగములోకి వెళుతున్నామని రోబోటిక్ సేవలు కూడా పెరిగిపోయి వాయిస్ అథారిటీ వైద్య చికిత్స కూడా రావచ్చని తెలిపారు. కాబట్టి డాక్టర్లు నూతన టెక్నాలజీని అడాప్ట్ చేసుకొని అందుపుచ్చుకొని ముందుకు వెళ్లగలమని తెలిపారు. గుండె జబ్బుల ఇంటర్వెన్షన్ నుంచి క్యాన్సర్ లక్షణాల చికిత్స వరకు అన్ని రంగాలలో ముందంజలో ఉన్న వాళ్ళు ఇక్కడ ఉన్నారని ఈ సంస్థ మిమ్మల్ని తయారు చేసిందన్నారు. Alumni అసోసియేషన్ నెట్వర్క్ ఎంతోకాలంగా అన్ని విషయాలను ముందుకు తీసుకెళుతూ అనేక రకాల యాక్టివిటీస్ ను చేపడుతుందని తెలిపారు. అనుభవం ఉన్న డాక్టర్లు వాళ్ళ ఉపయోగించిన టెక్నాలజీ చికిత్స గురించి కూడా సెమినార్స్ ద్వారా చర్చించుకోవడం వలన అందరికీ తెలుస్తుందని అన్నారు. శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజ్ కేవలం నిపుణులైన వైద్యులనే కాకుండా జాతీయ ఆరోగ్య విధానాలను, ప్రపంచ వైద్య మార్గదర్శకాలను కూడా రూపొందించి దూర దృష్టి ఉన్నటువంటి డాక్టర్లను, నాయకులను ఈ సంస్థ తయారుచేసి ఇచ్చిందని తెలిపారు. ఈ యొక్క కృషి alumuni అసోసియేషన్ చైర్ పర్సన్ రాయపు రమేష్ బాబు సాధ్యమైంది అని తెలిపారు. 50 webinar ద్వారా తయారు చేసిన ఈ సంస్థ చేసినటువంటి కృషి తిరుపతి మోడల్ గా గుర్తించాలని అని తెలిపారు. ఆధ్యాత్మిక నిలయమైన మైనటువంటి ఈ నగరంలో దేవుడు పేరు మీద ఉన్నటువంటి ఈ మెడికల్ కాలేజ్ ను సేవ భావాన్ని జీవన వైద్యంలో జనరిక్ మెడిసిన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో ఆధునిక పరిజ్ఞానంతో అనుసంధానం చేయాలని తెలిపారు. వైట్ కోటుకు ఉన్నటువంటి గౌరవం ఎవరికి ఉండదని ఆ గౌరవమును అలాగే కొనసాగించాలని, నమ్మకం కూడా పేషంట్లకి కలిగించాలని అన్నారు. పేషెంట్లు తల్లిదండ్రులకి ఫ్రెండ్స్ కు చెప్పుకోలేనటువంటి విషయాలను డాక్టర్ కు మాత్రమే చెప్పుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాంటి గౌరవపదమైన హోదాలో ఉన్న డాక్టర్లు నమ్మకాన్ని విశ్వాసాన్ని కల్పించాలని తెలిపారు. ప్రస్తుతం ప్రతి అంశానికి ప్రత్యేకమైన డాక్టర్లు ఉన్నారని అలాగే అభివృద్ధి చెందిన దేశాలలో కంటే మన రాష్ట్రంలో ప్రతిభ కలిగిన డాక్టర్లు ఉన్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. Alumni అసోసియేషన్ నెట్వర్క్ వారు ప్రతి కాలేజ్ కు వెన్ను ఎముక లాగా గొప్ప సహకారం అందిస్తారని తానూ చదువుకున్న ఆంధ్ర కాలేజ్ కు కూడా మంచి సహకారం అందించారని



తెలిపారు. వైద్య రంగానికి సంబంధించి మాత్రమె కాకుండా కాలేజ్ భవనాలు తదితర అవసరాలకు కూడా మంచి సహకారం అందించారని వీరి సహకారం అందించడంతో ఎంతో మంది వైద్య విద్యార్థులు నేడు సమాజంలో మంచి స్థానంలో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్సీ సుపాయి సుబ్రహ్మణ్యం , టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్, alummni అసోసియేషన్ ఆర్గనైజింగ్ కమిటీ చైర్ పర్సన్ ప్రెసిడెంట్ రాయపు రమేష్ బాబు, ఎస్ వి మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ రవి ప్రభు, రుయా హాస్పిటల్ సూపర్డెంట్ రాధ, మెటర్నిటీ హాస్పిటల్స్ సూపర్డెంట్ పార్థసారథి వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాల దత్తత పూర్తి చేయాలి : జేసీ అదితి సింగ్

### వీసీ ద్వారా పి4 ఐయాం మార్గదర్శిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం







**కడప, పెన్ పవర్ జులై 25 :** జిల్లాలో పి 4 అమలు పక్కాగా జరగాలని,రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు ఆగస్టు 15 నాటికి బంగారు కుటుంబాల దత్తత పూర్తి కావాలని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి పి 4 ఐ యాం మార్గదర్శి, బంగారు కుటుంబాలు దత్తత వంటి అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేశారు. ఈ సమీక్షలో మంత్రులు ఎమ్మెల్యేలు, అన్ని జిల్లాల కలెక్టర్లు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జేసి అదితి సింగ్‌తో పాటు వివిధ జిల్లా అధికారులు హాజరయ్యారు. వీసీ ద్వారా.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదరికాన్ని (జీరో పావర్టీ) సమూలంగా నిర్మూలించడానికి ప్రభుత్వం, ప్రైవేటు, ప్రజలు కలిసి భాగస్వామ్యం (పి4)తో ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పీ 4 ఐయాం మార్గదర్శి కార్యక్రమం పేజ్ 1 త్వరలో ప్రారంభం కానుందని అందుకు సంబంధించిన విజన్ యాక్షన్ ప్లాన్, ఎస్ ఓ పి తయారు చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. గతంలో ఆర్థిక సంస్కరణల్లో భాగంగా 'పి3' పబ్లిక్, ప్రైవేటు, పార్టనర్షిప్ విధానాన్ని అమలు చేసి సంపద సృష్టించామని ఇప్పుడు అదే స్ఫూర్తితో సామాజిక అవసరాలను తీర్చే విధంగా మార్గదర్శుల ద్వారా బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని వారినీ పేదరికం ఆర్థిక అసమానతలు నుండి బయటికి తీసుకురావడానికి పి 4 అనే వినూత్నమైన కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికీ దాదాపుగా 5.74 లక్షల బంగారు కుటుంబాలను, దాదాపుగా 55 వేల మంది మార్గదర్శులను గుర్తించి 40 శాతం పూర్తి చేశామన్నారు. ఆగస్టు 15 నాటికల్లా అన్ని జిల్లాలలో దాదాపుగా 15 లక్షల బంగారు కుటుంబాలను 1.5 నుంచి రెండు లక్షల మార్గదర్శులను గుర్తించి మిగిలిన 60 శాతం పూర్తి చేయాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్లో భాగంగా 2029 నాటికి జీరో పావర్టీ సాధించాలన్నారు. నేడు మారుతున్న కాలంలో సమాజమే ఒక ఆస్తిగా భావించి అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరి సహకారం ముఖ్యమన్నారు. ప్రతి గ్రామంలో పి 4 అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి ఆ గ్రామంలోని విజయవంతమైన వ్యక్తులు,పారిశ్రామికవేత్తలు, నాలెడ్జ్ రిసోర్సెస్ పర్సన్ అందరినీ గుర్తించి వారిని మార్గదర్శుల్లో భాగస్వామ్యం చేసి ఆ గ్రామ అభివృద్ధికి చేయూతనిచ్చేలాగా హ్యాండ్ హోల్డింగ్ ఇవ్వాలన్నారు. మనమందరం కూడా సమాజం ద్వారా అభివృద్ధి చెందామని ఆ సమాజానికి తిరిగి మనం మేలు చేసే కార్యక్రమాలు చేయాలన్నారు. కుటుంబానికి ఏ విధమైన అవసరాలు ఉన్నాయో గుర్తించి వాటిని క్రోడీకరించి అందుకు అనుగుణంగా వారి అవసరాలు తీర్చే విధంగా యాక్షన్ విజన్ ప్లాన్ తయారుచేసి మార్గదర్శులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. కుటుంబానికి సరైన సమయంలో హ్యాండ్ హోల్డింగ్ ఇచ్చి ప్రోత్సహిస్తే వారే రేపటి మార్గదర్శకులుగా

తరువాయి 5లో..

### భూమి హక్కుల పరిరక్షణకు

## బాధ్యతగా కృషి చేయాలి

### జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్





**నంద్యాల పెన్ పవర్ జులై 25 :** ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా భూమి హక్కుల పరిరక్షణతో పాటు, ప్రజలకు న్యాయమైన విలువలు నిర్ధారించేందుకు కట్టుబడి బాధ్యతగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం నంద్యాల మండలం గుంతనాల గ్రామంలోని సర్వే నెంబర్లు 14 మరియు 17లోని భూముల మార్కెట్ విలువలలో గల వ్యత్యాసాలను సరి చేయాలన్న దృక్కోణంతో చిన్నపక్కిరమ్మతో పాటు మరికొందరు బాధితులచే సమర్పించబడిన వినతిని మండల తహశీల్దార్‌తో కలిసి జేసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వారు తమ వినతిలో పేర్కొన్న విషయాలను ఆధారంగా సంబంధిత భూముల మార్కెట్ విలువలలో అసంగతులను గుర్తించారు. మార్కెట్ విలువల సవరణకు అవసరమైన చర్యలు చేపట్టే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు జేసీ సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి పాఠశాలల్లో సద్గమయ కార్యక్రమం

**తిరుమల పెన్ పవర్ జూలై 25 :** తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ సంయుక్తంగా జూలై 28వ తేదీన టిటిడి పాఠశాలల్లోని విద్యార్థులకు మానవీయ, నైతిక విలువ, వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ ఇచ్చేందుకు సద్గమయ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో 1.తిరుపతిలోని ఎస్.జీ.ఎస్. హైస్కూల్, 2.ఎస్వీ ఓరియంటల్ హైస్కూల్, 3.ఎస్వీ హైస్కూల్, 4.ఎస్.కె.ఆర్.ఎస్ ఇంగ్లీషు మీడియం స్కూల్, 5. ఎస్పీ బాలికల పాఠశాల, 6. తాటితోపులోని ఎస్.కె.ఎస్. హైస్కూల్, 7. తిరుమలలోని ఎస్వీ హైస్కూల్ లలోని 8, 9, 10 తరగతుల డే స్కాలర్ల విద్యార్థులకు ఎంపిక చేయబడ్డ శిక్షకులచే శిక్షణ ఇవ్వనున్నారు. సద్గమయ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, ఆధ్యాత్మిక, సామాజిక, నైతిక విలువలు, నైపుణ్యాలు, సంస్కృతి – సాంప్రదాయాలు, వాస్తవ ప్రపంచాన్ని అధ్యయనం చేయడం, వ్యక్తిగత పురోగతి, సామరస్యం, సమాజంలో భాగస్వామ్యం, నాయకత్వ లక్షణాలు తదితర అంశాలపై విశ్లేనాత్మకంగా శిక్షణ పొందిన 70 మంది ఉపాధ్యాయులచే శిక్షణ ఇవ్వనున్నారు. తిరుపతి, తిరుమలలోని 7 పాఠశాలల్లో డే స్కాలర్లకు రోజుకు ఒక గంట చొప్పున 4 రోజుల పాటు సద్గమయ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తారు.

## సివిల్ సప్లైస్ మీటింగ్‌లో జేసీ మేడం చేసిన సూచనలు




**కడప పెన్ పవర్ జూలై 25 :** ప్రతి నెల 3వ తేదీ లోపల అన్ని కమోడిటీస్ ఒకేసారి ఎఫ్‌పి షాపులకు చేరాలి, ఐదవ తేదీ లోపల అంగన్వాడి సెంటర్లకు అందాలి. ఎఫ్‌పి షాపు డీలర్లు అందరికీ కూడా ఈ విషయం తెలియజేయమన్నారు. ఎంఎల్ఎస్ పాయింట్ నుండి కమోడిటీస్ అంగన్వాడీ కేంద్రాలకు చేరేవరకు వస్తున్న సమస్యలను ఎఫ్‌పి షాపు డీలర్స్ యొక్క వాట్సాప్ గ్రూప్‌లో షేర్ చేయమని చెప్పారు. స్టాక్ డౌన్లోడ్ చేసుకునే విధానము మరియు స్టాక్ మిషన్‌లోకి ఎక్కించుకునే విధానం మరియు అంగన్వాడి వర్కర్లతో థంబ్ ఎలా వేయించుకోవాలి వీటి గురించి డీలర్లకు తహసీల్దార్ లెవెల్‌లో ఓరియంటేషన్ పెట్టమన్నారు. ఐదు నెలల కంటే ముందు పాత స్టాకు ఉంటే ఎంఎల్ఎస్ పాయింట్‌లోనే రీప్లేస్ చేయమన్నారు. గర్భిణీలలో రక్తహీనతను తగ్గించాలి. అంగన్వాడీ వర్కర్లు ఏఎన్ఎంలు హౌస్ విజిట్లు చేసి అనీమియా గురించి అవగాహన కల్పించాలి. 0 నుండి 6 సంవత్సరాల పిల్లల్లో స్టంటింగ్ అండర్ వెయిట్ ఉన్న పిల్లలను అడాప్షన్ చేసుకొని రెగ్యులర్‌గా వాళ్ళ ఇళ్లకు హౌస్ విజిట్‌కి వెళ్ళాలి సివియర్‌లో ఉన్న పిల్లలను మోడరేట్ స్థాయికి అలాగే మోడరేట్‌లో ఉన్న పిల్లలను నార్మల్ స్థాయికి తీసుకురావాలి. స్టంటింగ్ అండర్ వెయిట్ ఉన్న పిల్లల యొక్క ఆరు నెలల డేటా తీసుకొని చెక్ చేయాలన్నారు.

## గుండెపోటుతో సీనియర్ జర్నలిస్ట్ శ్రీహరి ఆకస్మిక మృతి

### – బిబిఎస్ చైర్మన్ చంద్రకళ రెడ్డి నివాళులు





**తిరుపతి పెన్ పవర్ జూలై 24 :** సీనియర్ జర్నలిస్ట్, హెచ్ఆర్సీ కుటుంబ సభ్యులు శ్రీహరి గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడం జర్నలిస్ట్ లోకానికి తీరని లోటు అని పలువురు సీనియర్ జర్నలిస్ట్ సోదరులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గత 45 సంవత్సరాలుగా రిపోర్టర్ గా ఎడిటర్ గా అనేక మ్యాగజైన్లను నడపడమే కాకుండా పలువురు జర్నలిస్టు సోదరులకు ఆదర్శప్రాయమయ్యారు. అంతేకాకుండా పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ పేదల పక్షపాతిగా శ్రీహరి కీర్తి ప్రతిష్టలు తెచ్చుకున్నారు. అలాంటి వ్యక్తి ఆకస్మిక మరణం జర్నలిస్టు సోదరులు జీర్ణించుకోలేక పోతున్నామని బాధపడ్డారు. ఈ సందర్భంగా ఆయన పార్ధీ దేహానికి పలువురు జర్నలిస్టులు పుష్పాంజలి ఘటించి ఘనంగా హెచ్ఆర్సీ కుటుంబ సభ్యులు చంద్రకళా రెడ్డి, బిందు, శోభమ్మ, లక్ష్మీదేవి ,భాస్కర్ రెడ్డి తదితరులు నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని వారు ధైర్యం చెప్పారు.

## ధర్మవరం ఆర్డిటి మైదానంలో క్రీడల మహోత్సవం ఘనవిజయం





**ధర్మవరం పెన్ పవర్ జూలై 25 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ ఆశీస్సులతో ధర్మవరం టౌన్‌లోని ఆర్డిటి మైదానంలో నిర్వహించిన స్కూల్ టోర్నమెంట్–సీజన్ 3 కబడ్డీ మరియు క్రికెట్ ఫైనల్ పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా, విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ క్రీడా పోటీలు విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని అభివృద్ధి చేయడమే కాక, బహుముఖ ప్రతిభను ప్రదర్శించుకునే వేదికగా నిలిచాయి. ఫైనల్ పోటీలకు ముఖ్య అతిథిగా మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు హాజరై, మ్యాచ్‌లను ప్రారంభించి, విజేతలకు ట్రోఫీలు అందజేశారు. బాలికల విభాగంలో కబడ్డీలో మున్సిపల్ హై స్కూల్, కొత్తపేట విజేతగా నిలవగా, కేజీబీవీ మోటుమర్ల రన్నరప్‌గా నిలిచింది. బాలుర విభాగంలో ఎస్పీసీఎస్ రైల్వే స్కూల్, కొత్తపేట జట్టు విజేతగా, జెడ్పీ హెచ్ఎస్ గొట్లూరు జట్టు రన్నరప్‌గా నిలిచింది. క్రికెట్ పోటీల్లో బాలికల విభాగంలో మున్సిపల్ స్కూల్ కొత్తపేట జట్టు విజేతగా, ఏపీ మోడల్ స్కూల్ రన్నరప్‌గా నిలిచింది. బాలుర విభాగంలో ఎస్పీసీఎస్ రైల్వే హై స్కూల్ విజేతగా, ఏపీ మోడల్ స్కూల్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, విద్యార్థులలో ప్రతిభ, క్రీడా నైపుణ్యాలను వెలికితీసే ఈ తరహా పోటీలు ఎంతో అవసరం. మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ గారి మార్గదర్శనంలో ధర్మవరం నియోజకవర్గంలో విద్య, క్రీడా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోంది అని పేర్కొన్నారు. క్రీడా పోటీలు విజయవంతం కావడంలో కీలకంగా వ్యవహరించిన ఉపాధ్యాయులు, సిబ్బంది, మరియు స్పాన్సర్లను ఈ సందర్భంగా శాలువాలు కప్పి సన్మానించడం జరిగింది. విద్యార్థుల కృషి, టీచర్ల నిబద్ధత, సంఘటిత సహకారం ఈ టోర్నమెంట్‌ను ఘనవిజయంగా నిలిపిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు గొట్లూరు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షుడు ఆకులేటి భాస్కర్, బీజేపీ నాయకులు బిల్లే శ్రీనివాస్, పోతుకుంట రాజు, జూటూరు వెంకటేష్, పోతులనగేపల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలి

### డీఎండిఎస్ కమిటీ సమీక్ష.. జేసీ అదితిసింగ్

### వైద్య ఆరోగ్య, ఐసిడిఎస్ అధికారులు అంకిత భావంతో పని చేయాలి



**కడప, పెన్ పవర్ జూలై 25 :** గర్భిణీలపై ప్రత్యేక పర్యవేక్షణతో పాటు... వైద్యులు, ఐసిడిఎస్ సిబ్బంది అంకిత భావంతో భాధ్యతా యుతంగా విధులు నిర్వర్తించినపుడే ప్రసూతి సమయంలో మాతృ మరణాలను అరికట్టగలమని జేసీ అదితిసింగ్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా స్థాయి ప్రసూతి మరణాల విచారణ (డిఎండీస్)కమిటీ సమీక్ష సమావేశం జేసీ అదితిసింగ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రసూతి మరణాల రేటును 0%కు తీసుకువచ్చేందుకు వైద్యాధికారులు, అంగన్వాడీ, ఆరోగ్యకార్యకర్తలు.. ప్రతిఒక్కరూ భాధ్యత యుతంగా అంకిత భావంతో పని చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా.. జిల్లాలో 2025 జనవరి నుండి మార్చి మాసం వరకు సంభవించిన 3 ప్రసూతి మరణాలకు సంబంధించి.. బాధిత కుటుంబ సభ్యులు, సంబంధిత పి.హెచ్.సి.లు, సి.హెచ్.సి.ల వైద్యాధి కారులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశవర్కర్లతో విచారణ నిర్వహించారు. మాతృ మరణాలకు సంఘటనల వివరాలను, కారణాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ... పి.హెచ్.సి.లు, సి.హెచ్.సి.లలో వైద్యాధికారులు క్రమం తప్పకుండా వారి పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో నమోదయిన గర్భవతులు, బాలింతల వివరాలను తెలుసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పట్ల మెడికల్ ఆఫీసర్, అంగన్వాడి సూపర్ వైజర్లు నిరంతరం అప్రమత్తంగా మెలగాలన్నారు. వారి ఆరోగ్య పరిస్థితిపై సంబందిత ఆరోగ్య కార్యకర్తలతో, ఐసీడీఎస్ సిబ్బందితో వైద్యాధికారులు సమీక్షించాలన్నారు. బాలింతలు, గర్భవతులకు ప్రతి నెలా ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎప్పుడు ఎలాంటి వాక్సిన్ వేయించుకోవాలన్న విషయాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలన్నారు. వైఎస్ఆర్ కడప జిల్లాను మాతృ మరణాలు లేని జిల్లాగా తీర్చిదిద్దడానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. సిడీపీవోలు తరచూ తప్పకుండా సూపర్వైజర్ లతో, అలాగే.. పీడి సీడీపీవోలతో సమావేశాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. ఉమామహేశ్వర కుమార్, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మీ, రిమ్స్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ డా. హిమదేవి, డిఎస్పీ అబ్దుల్ కరీం, సంబందిత వైద్యాధికారులు, అంగన్వాడీ సూపవైజర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి ఆధారంగా మిద్దె తోటలు పెంచుదాం

### – గ్రీన్ క్లైమేట్.. జేవి రత్నం




**విశాఖ పెన్ పవర్ జూలై 25 :** దేశీయ కూరగాయ విత్తనాల వినియోగిద్దాం. విత్తనాలు ఇచ్చిపుచ్చుకునే పద్ధతి కొనసాగిద్దాం . తోటల నగరంగా తీర్చిదిద్దుదాం.. ప్రకృతి ఆధారంగా మిద్దె తోటలు పెంచుదాం అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం గోపాల పట్నం రైతు బజార్ వద్ద మన కూరగాయల తోట, వనమాలి, సీటిజి సంస్థలకు చెందిన మిద్దె తోటల రైతులకు, ఇతరులకు బత్తిలి, వెల్లంకి కి చెందిన వంకాయ మొక్కల నారు, బాపట్ల మిర్చి నారు, టమాటా, నాటు బంతి మొక్కల నారు అడ్మిన్ నాదెళ్ల జ్యోతి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశీయ కూరగాయ విత్తనాలతో మాత్రమే కూరగాయలు ఆకుకూరలు పండిద్దామన్నారు. మన దేశీయ విత్తనాలు ఇచ్చిపుచ్చుకునే పద్ధతి కొనసాగిద్దాం అని వివరించారు. విశాఖను మిద్దె తోటల నగరంగా తీర్చిదిద్దుదాం అని ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. నాదెళ్ల జ్యోతి మాట్లాడుతూ విశాఖ మహా నగరంలో వనమాలి సిటిజి సంస్థలు అధికంగా ప్రకృతి ఆధారంగా కూరగాయ మొక్కలు పెంచేందుకు కృషి చేస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ వచ్చి తమ గ్రూపు లో చేరి ఎవరి ఇంటి వద్ద వారు కూరగాయలు ఆకుకూరలు పండచుకోవాలని కోరారు. ఈరోజు వేలాది




మొక్కల నారు పంపిణీ చేసామని వివరించారు. వచ్చే నెలలో అత్యధికంగా కూరగాయ మొక్కల నారు పంపిణీ చేసినందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో సిటిజి వనమాలి మన కూరగాయల తోటలకు చెందిన సభ్యులు అత్యధికంగా పాల్గొని నారు మొక్కలు తీసుకుని వెళ్లారు.

## అంధ క్రీడాకారునికి ప్రోత్సాహం

### - కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, డా.రమేష్ నాథ్



తిరుపతి పెన్ పవర్ జూలై 25 : భారతదేశం గర్వించదగిన రీతిలో అంధ క్రీడాకారుడు ముప్పాళ్ళ శేషగిరి ఇటీవల జరిగిన జాతీయ స్థాయి గోల్బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ చూపి సెప్టెంబర్ ఒకటి 2025న ఈజిప్టు దేశంలోని అలెగ్జాండ్రియాలో జరిగే అంతర్జాతీయ పోటీలకు ఎన్నికలుగా విదేశాలకు వెళ్లి క్రీడా పోటీలలో పాల్గొనడానికి శేషగిరికి ఆర్థికంగా సాయమందించాలని తిరుపతి కలెక్టర్ వెంకటేశ్వర్‌ని ఆంధ్ర ప్రదేశ్ అందులకు క్రీడా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెంచల నరసయ్య అభ్యర్థించగా ఈ విషయం రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల దృష్టికి రాగా వెంటనే స్పందించిన రమేష్నాథ్ భారత దేశ జెండా అంతర్జాతీయ విని వీధులలో రెపరెపలాడడం మన దేశానికి గర్వకారణం అని ప్రత్యేక ప్రతిభావంతుడైన శేషగిరిని అభినందించి ప్రోత్సహించడం దేశభక్తునిగా నాకు గర్వంగా ఉందని సాయం అందిస్తానని ముందుకొచ్చి కలెక్టర్ చేతుల మీదుగా లక్ష రూపాయలు చెక్కునందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లాలో గృహనిర్మాణ శాఖ యండి ఎం.శివప్రసాద్ పర్యటన






**తిరుపతి, పెన్ పవర్ జూలై 25 :** శుక్రవారం జిల్లాలో గృహనిర్మాణ శాఖ యండి శ్రీ యం శివప్రసాద్ గారు చిందేపల్లె మరియు ఊరందూరు లోని PMAY – ఎన్టీఆర్ నగర్ లేఔట్లను సందర్శించి గృహనిర్మాణాలు పురోగతి పై అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా గృహనిర్మాణాలు త్వరిత గితినా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తదుపరి యం శివ ప్రసాద్ తిరుపతిలోని శ్రీనివాస ఆడిటోరియం నందు జిల్లాకు చెందిన అధికారులు మరియు అనధికారులతో జిల్లాలోని గృహనిర్మాణాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తిరుపతి జిల్లాలో ఉన్నటువంటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, మండల ఇన్చార్జిలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు అమినిటీ సెక్రటరీలతో పాటు హౌసింగ్ అధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ యం.శివ ప్రసాద్, తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం శ్రీనివాస ఆడిటోరియంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఎండి యం శివ ప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల గృహప్రవేశలలో భాగంగా, తిరుపతి జిల్లాలో దాదాపు 14,001 ఇళ్లను లబ్ధిదారులచే 15 ఆగస్టు,2025 కల్లా గృహప్రవేశాలను చేయించాలనే లక్ష్యంతో పనిచేయాలని తన సమీక్షలో పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మండల స్థాయిలో అసిస్టెంట్ ఇంజనీర్లు, మున్సిపల్ స్థాయిలో వార్డు ఆమెనీటి సెక్రటరీలు గృహనిర్మాణ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని తన సమీక్షలో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గృహనిర్మాణ శాఖ అధికారి పి దయాకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, మండల ఇన్చార్జులు, గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు /వార్డు ఆమెనేటి సెక్రటరీలు, CLTCలు తోపాటు ఇతర గృహనిర్మాణ శాఖ అధికారులు పాల్గొన్నారు

# నాటుసారా రహిత జిల్లాగా వైఎస్సార్ కడప

### - జాయింట్ కలెక్టర్ అదితి సింగ్










**వైయస్సార్ కడప పెన్ పవర్, జులై 25 :** వైయస్సార్ కడప జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రకటించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని బిసి హాలులో.. జిల్లా ప్రొహిబిషన్&ఎక్సైజ్ శాఖ అద్వర్యంలో... నాటుసారా నిర్మూలనా కార్యక్రమం "నవోదయం 2.0" పై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నాటు సారా రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా.. నాటుసారాను నిర్మూలించడానికి ప్రభుత్వం నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా.. క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేశారన్నారు.జిల్లాలో నాటు సారా తయారీ పూర్తిగా నిర్మూలించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులకు ఆమె అభినందనలు తెలియజేశారు. నాటు సారా రహిత జిల్లాగా మారడం ఎంతో సంతోషంగా ఉందని భవిష్యత్తులో జిల్లాలో ఎక్కడా నాటుసారా తయారీ, అమ్మకాలు గానీ, ఎటువంటి కేసులు గానీ నమోదు కాకుండా చూడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని స్పష్టం చేశారు. జిల్లాలో సారా వృత్తిలో ఉన్న వారిని గుర్తించి ప్రత్యామ్నాయ ఉపాధి ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు మాట్లాడుతూ.... జిల్లాలో ఐడి లిక్కర్ (అక్రమ స్వేదన మద్యం) పీడిత గ్రామాల జాబితాను ఏ,బీ,సీ కేట గిరీలుగా విభజించడం జరిగిందని, ఏ కేటగిరీలో 1 గ్రామం, బి కేటగిరిలో 8 గ్రామాలు, సి కేటగిరిలో 1 గ్రామాన్ని గుర్తించడం జరిగిందన్నారు. గుర్తించిన 10 గ్రామాల్లోని 36 మంది ఐడి లిక్కర్ తయారీ దారులను.. ఆ వృత్తి నుండి వారి కుటుంబాలను దూరం చేసి.. సమాజంలో గౌరవప్రదమైన ఉపాధి మార్గాలను వారికి కల్పించేలా ప్రభుత్వం కల్పించిన సంబందిత రాయితీలను, పథకాలను అందించి ఆ10 గ్రామాల్లో నాటు సారాను నిర్మూలించామన్నారు.అలాగే జిల్లాలో 18 గంజాయి కేసుల్లో 62 మంది అరెస్టు చేసి 29 కేజీల గంజాయిని పట్టుకున్నామని తెలిపారు. అలాగే వారికి సంబంధించిన 17 వెహికల్స్ సీజ్ చేశామని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా నాటుసారా, అక్రమ మద్యం, గంజాయి సరఫరా వంటి సమాచారం తెలిస్తే.. టోల్ ఫ్రీ నెం : 14405 కాల్ చేసి తెలియజేసి జిల్లాను నాటుసారా రహితంగా మార్చడంలో తమ వంతు భాగస్వాములు కావాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. అనంతరం నాటు సారా రహిత జిల్లా పోస్టర్ ను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులతో కలిసి జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ఆవిష్కరించారు ఈ సమావేశంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్, డిఇఓ శంషూద్దీన్, సోషల్ సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి,పోలీస్,అటవీ, ఎక్సైజ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాల దత్తత పూర్తి చేయాలి : జేసీ అదితి సింగ్

**(మొదటి పేజీ తరువాయి)** తయారవుతారన్నారు. పి 4 కార్యక్రమం ఒక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. విసి అనంతరం జాయింట్ కలెక్టర్ అదిది సింగ్ మాట్లాడుతూ.. జిల్లాలో పి 4 ఐ యామ్ మార్గదర్శి కార్యక్రమం పక్కాగా అమలు జరగాలన్నారు. అలాగే బంగారు కుటుంబాల దత్తత మార్గదర్శుల ఎంపిక ఆగస్టు 15 నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభల్లో పీ 4 ఐ యామ్ మార్గదర్శి కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. అలాగే జిల్లాలోని పరిశ్రమలు, ప్రైవేటు కంపెనీలు సి ఎస్ ఆర్ ఫండ్‌ని పి4కు అనుసంధానం చేసి బంగారు కుటుంబాలను అభివృద్ధి చెందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు ఆయా నియోజకవర్గాల ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు బంగారు కుటుంబాల యొక్క అవసరాలకు తగ్గట్టుగా షార్ట్ టర్మ్, మీడియం, లాంగ్ టర్మ్ ప్రణాళికల రూపొందించుకొని మార్గదర్శులకు అందజేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యమిస్తున్న పి4 అమలుకు అధికారులందరూ శ్రద్ధతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ హాజ్రతయ డ్వామా పిడి ఆదిశేషారెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో విశేష ఉత్సవాలు

**తిరుపతి పెన్ పవర్ జూలై 25 :** ఆగస్టు 1న స్వాతి నక్షత్రంను పురస్కరించుకుని శ్రీ గోవిందరాజస్వామివారు అహోబిలం మఠానికి ఊరేగింపుగా తీసుకువచ్చి ఆస్థానం నిర్వహిస్తారు. అనంతరం స్వామివారు ఆలయ నాలుగు మాడ వీధులలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఆగస్టు 6న తులసీ మహత్యం ఉత్సవం సందర్భంగా ఉదయం శ్రీ గోవిందరాజ స్వామివారు గరుడ వాహనంపై భక్తులను కటాక్షించనున్నారు.

**ఆగస్టు 8వ తేదీ వరలక్ష్మీ వ్రతం :** ఆగస్టు 08, 15, 22, 29 తేదీల్లో శుక్రవారాల్లో సాయంత్రం 6 గంటలకు శ్రీ ఆండాళ్ అమ్మవారిని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. ఆగస్టు 9న శ్రావణ ఉపకర్మ సందర్భంగా ఉదయం శ్రీ గోవిందరాజస్వామివారు, శ్రీ కృష్ణ స్వామివారిని కపిలతీర్థంలోని ఆళ్వార్‌తీర్థంకు ఊరేగింపుగా తీసుకువెళ్ళి, స్నపన తిరుమంజనం, ఆస్థానం నిర్వహిస్తారు. అనంతరం సాయంత్రం శ్రీ భూ సమేత గోవిందరాజస్వామివారు ఆర్.ఎస్. మాడ వీధిలోని శ్రీ వైఖానసాచార్యులు ఆలయంలో ఆస్థానం నిర్వహిస్తారు. ఆగస్టు 16న గోకులాష్టమి సందర్భంగా సాయంత్రం శ్రీ కృష్ణ స్వామివారికి అభిషేకం, అనంతరం బంగారు వాకిలి చెంత పురాణ ప్రవచనం, గోకులాష్టమి ఆస్థానం నిర్వహిస్తారు. ఆగస్టు 17న రోహిణి నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు రుక్మిణి, సత్యభామ సమేత శ్రీపార్థసారధిస్వామి వారు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. ఆగస్టు 19న చిన్న వీధి ఉట్లోత్సవం, ఆగస్టు 20న పెద్ద వీధి ఉట్లోత్సవం నిర్వహించనున్నారు. ఆగస్టు 25న ఉత్తర నక్షత్రం సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామి వారు మాడ వీధులలో విహరిస్తారు.

## మా రెవెన్యూ పట్టాలు పట్టు... హైటెక్ దోపిడి..

### - బద్వేల్, కడప జిల్లాలో పచ్చి నిజం...



**కడప పెన్ పవర్ జులై 25 :** ఇప్పుడు పెరిగిపోయాయి. రెవెన్యూ నకిలీ పత్రాలు ... పట్టాలు ....బద్వేలులో నకిలీ పట్టాలు తయారు చేసే ముఠా అరెస్టు... మీడియా ముందు హాజరు పరచిన పోలీసులు... 13 మందిపై కేసు నమోదు... 7 మంది అరెస్ట్... పరారీలో మరికొంతమంది ఉన్నట్టు వెల్లడించిన అధికారులు.. నకిలీ పట్టాలు, అనుబంధ ఫారాలు, పాసుబుక్కులు, రెవిన్యూ అధికారుల సీళ్లతో పాటు మరికొన్ని వస్తువులను స్వాధీనం...

## ఏమి చేస్తుందని....

### గ్రీన్ క్లైమేట్ పెన్ పవర్ కృష్ణారెడ్డి...



**కడప పెన్ పవర్ జులై 25 :**
చిన్న దీపం ఏం చేస్తుందని అనుకోకు,
చీకటినే చీల్చేస్తుంది.
ఈ జనం ఏం చేస్తారని అనుకోకు,
మీ జీవితాలను మార్చేస్తారు...

## జైలు లోపల ఖైదీలు... మినీ కవిత

**జూదరులు అరెస్ట్ అవుతారు జైలు వెలుపల.**
**వాళ్లే స్వేచ్ఛగా జూదం ఆడుతారు ,**
**జైలు లోపల.**
**అందుకే తరచూ ఖైదీలు అనుకుంటారు:**
**ఇక్కడికి రావాలని ఇంతకు**
**ముందే ఎందుకు తట్టలేదు మనకు**

### పీ4పై మంత్రులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, అధికారులతో

# ముఖ్యమంత్రి జూమ్ కాన్ఫరెన్స్





**అమరావతి, పెన్ పవర్ జులై 25 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పీ4 కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలోని 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు #%IAmMargadarsi బ్యాడ్జిని అధికారులు చంద్రబాబుకు అందించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి పీ4 కార్యక్రమంపై మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, అధికారులతో ముఖ్యమంత్రి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో #%IAmMargadarsi% పోస్టర్ ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..”కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను దత్తత తీసుకుంటున్నాను. ఆ కుటుంబాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాది. మార్గదర్శులు ముందుకు రావాలని పిలుపు ఇస్తున్న నేను.. చెప్పడమే కాదు.. ఆచరించి చూపాలని 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నా. ఈ కుటుంబాల అభ్యున్నతి కోసం ప్రణాళిక రూపొందిస్తాను. ఐయామ్ ఏ మార్గదర్శి. సమాజంలో పేద-ధనికుల మధ్య అంతరాలు తగ్గించే ఇలాంటి కార్యక్రమాన్ని ఎక్కడా చేపట్టలేదు. గతంలో జన్మభూమి స్ఫూర్తితో గ్రామాలను అభివృద్ధి చేస్తే.. ఇప్పుడు పేదలను ఆదుకునేందుకు పీ4 అమలుకు ప్రణాళికలు చేపట్టాం. ఈ కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచేలా రూపొందించాం. పేదలకు చేయూతనిచ్చే పీ4 కార్యక్రమం నిరంతరం కొనసాగుతుంది” అని ముఖ్యమంత్రి చెప్పారు.

**నేటి బంగారు కుటుంబాలే... రేపటి మార్గదర్శులు :**

“పీ4లో భాగంగా బంగారు కుటుంబాలుగా నమోదైన వారు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలి. ఇవాళ్టి బంగారు కుటుంబాలు.. రేపటి మార్గదర్శులుగా ఎదగాలన్నదే నా ఆలోచన. సాయం పొందిన సాయం చేసేందుకు ముందుకు వస్తారు. ఈ కార్యక్రమం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి. దీన్ని విజయవంతంగా అమలు చేయగలిగితే ఈ కార్యక్రమం శాశత్వంగా ఉండిపోతుంది. చాలా మందికి మంచి ఆలోచనలు ఉంటాయి.. ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యాలున్న వారు పేదరికం కారణంగా వెనుకబడిపోతున్నారు. ఇలాంటి వారికి చేయూతనిస్తే అద్భుతాలు సృష్టిస్తారు. ఎన్నో కార్యక్రమాలు చేసిన నాకు.. పీ4 కార్యక్రమం మనస్సుకు చాలా దగ్గరగా ఉంది” అని చంద్రబాబు అన్నారు.

**ప్రతి బంగారు కుటుంబానికి విజన్ డాక్యుమెంట్.. :**

“బంగారు కుటుంబాలుగా నమోదైన వారి అభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తాం. బంగారు కుటుంబాలు అభివృద్ధికి ఏం చేస్తే బాగుంటుంది.. వాళ్లు చేయగలిగే పనులేంటీ..? అనే అంశాలపై ఓ పది పాయింట్లతో కూడిన సర్వే చేపడుతున్నాం. వీరి అభివృద్ధికి ఏం చేస్తున్నామనే విషయాన్ని వివరించేందుకు ప్రతి బంగారు కుటుంబానికి విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక ప్రణాళికల ద్వారా వారి అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తాం. బంగారు కుటుంబాల స్థితిగతులపై ప్రతి మూడు నెలలకోసారి సమీక్ష చేపట్టాలి.” అని సీఎం అన్నారు.

**ఆగస్టు 15 నుంచి పీ4 ఫేజ్-1 :**

“ఆగస్టు 15 నుంచి పీ4 మొదటి విడత ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నా దగ్గర నుంచి ఎమ్మెల్యే వరకు పని చేయాలి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి క్షేత్ర స్థాయి ఉద్యోగి వరకు కృషి చేయాలి. బంగారు కుటుంబాలను.. మార్గదర్శులను గుర్తించే విషయంలో కొన్ని జిల్లాలు ఇంకా మెరుగ్గా పని చేయాలి. వచ్చే 15 రోజుల్లో దీని కోసం గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో కసరత్తు చేయాలి. ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలి.” అని సీఎం సూచించారు. జూమ్ కాన్ఫరెన్సు ద్వారా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. సీఎం స్ఫూర్తితో తాను కూడా ఐదు పేద కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ ప్రకటించారు. షాజహాన్ ను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. దేశంలోనే తొలిసారిగా చేపట్టిన ఈ తరహా కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు సహకరిస్తామని ప్రజా ప్రతినిధులు సీఎంకు హామీనిచ్చారు. రాష్ట్ర సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో సీఎస్ విజయానంద్, స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ కుటుంబరావు, ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక పరిశీలన..





**నంద్యాల పెన్ పవర్ జులై 25 :** నంద్యాల జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా ఆర్ వెంకటరమణ గారు ఆత్మకూరు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికముగా తనిఖీ చేయడమైనది. వైద్యాధికారులు మరియు వైద్య ఆరోగ్య సిబ్బంది సమయ పాలన తప్పని సరిగా పాటించవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. ఈ తనిఖీ లో భాగముగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని OP విభాగాన్ని మరియు అక్కడ వున్నటువంటి రోగులకు,వారికి అందె సేవలు మరియు చికిత్సలు,మందులు, వారి పట్ల వైద్యాధికారి మరియు వైద్య ఆరోగ్యసిబ్బంది ఎలా వ్యవహరిస్తున్నారు మరియు OP విభాగములోని రికార్డులను మరియు రిపోర్టులను తనిఖీ చేయడమైనది. పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రములో జాతీయ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ కార్యక్రమాలIEC మెటీరియల్ ప్రదర్శన ను అవగాహన కొరకు ప్రజలకు మరియు రోగులకు అందుబాటులో ఉండే విధముగా ప్రదర్శించవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. శివపురం గూడెం గ్రామంలో జరిగే సంచార చికిత్స కార్యక్రమాన్ని ఆకస్మికముగా తనిఖీ చేయడం జరిగినది. సంచార చికిత్స కార్యక్రమములో మందులను మరియు రికార్డులను తనిఖీ చేసి రోగులకు అందె సేవల మీద ఆరా తీయడమైనది.

రోగులకు సేవలు అందించడములో ఎటువంటి నిర్లక్ష్యం వహించినచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వైద్యాధికారులకు, సచివాలయ ఆరోగ్య కార్యకర్తలకు మరియు ఆశా కార్యకర్తలకు ఆదేశాలు జారీచేయడమైనది. మరియు శివ పురం గూడెం గ్రామములో ఫ్రై డే-డ్రై డే కార్యకమాన్ని పర్యవేక్షించడమైనది. ఫ్రై-డే మరియు డ్రై డే కార్యక్రమాన్ని పటిష్టంగా అమలుచేయవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది.మరియు ABHA ID జెనరేషన్, PMJAY పథకాల లబ్ది అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. NCD-CD సర్వే కార్యక్రమాన్ని తనిఖీ చేసి మరియు సర్వే నిర్వహించడంలో నిర్లక్ష్యం వహించినచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందని హెచ్చరించడమైనది.

### బంగారు కుటుంబాల అవసరతను గుర్తించే

# సర్వే పకడ్బందీగా జరగాలి

### - అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్




**చిత్తూరు,పెన్ పవర్ జులై 25 :** పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వం చేపట్టిన పి-4 కార్యక్రమం ద్వారా నిర్వహించిన గ్రామసభల వివరాలను తక్షణమే అప్ లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం పి-4 కార్యక్రమం గ్రామసభల నిర్వహణ,బంగారు కుటుంబాలు,మార్గదర్శకుల ఎంపిక తదతర అంశాలపై వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రతి సచివాలయంలో 10 మంది మార్గదర్శకులను ఎంపిక ప్రక్రియ రేపటినుండి నిర్వహించాలని ఆదేశించారు.ఈ ప్రక్రియ ఈనెల 30 తేదీ లోపల పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు,మున్సిపల్ కమిషనర్లు, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు పై కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ఆదేశించారు.గ్రామ సభ్యులు నిర్వహించి, డోర్ టు డోర్ వెరిఫై చేసి ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు.జిల్లాలో మొత్తం 65,451 కుటుంబాలను గుర్తించడం జరిగిందని, ప్రస్తుతం 6,515 కుటుంబాలు దత్తత తీసుకోబడ్డాయని తెలిపారు. ప్రవాసాంధ్రులను కూడా భాగస్వామం చేసేందుకు ఏపీ ఎన్నార్టీ సొసైటీ సాయం తీసుకోవాలని చెప్పారు.అలాగే కార్పొరేట్ సంస్థలు దీనికి కలిసి వచ్చేలా చూడటంతో పాటు వారితో సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉన్నదని తెలిపారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ ప్రాంతానికే చెందిన ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని సూచించారు.ఒకవేళ స్థానికంగా మార్గ దర్శులు లేకపోతే అప్పుడు స్థానికేతరులను అనుసంధానం చేయాలనినిర్దేశించారు. నగిరి, పలమనేరు, సోమల, ఎంపీడీవోలతో పలు అంశాలపై ఆరా తీశారు. మున్సిపల్ కమిషనర్లు కూడా బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. ప్రతిరోజు సాయంత్రం ఐదున్నర గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బంగారు కుటుంబాల మార్గదర్శల ఎంపికపై సమీక్షించడం జరుగుతుందని తెలిపారు.ఆయా మండలాల ఎమ్మార్వోలు కూడా ఆయా మండలాల విఆర్‌ఓలకుపై కార్యక్రమాల అమలపై దిశానిర్దేశాలు జారీచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సిపిఓ, డీఈవో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పేదల బతుకుల్లో వెలుగును నింపేలా పీ4

### జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి










**నంద్యాల, పెన్ పవర్ జూలై 25 :** జిల్లాలో పేదరిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కలిసి ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుగారు అమరావతి సచివాలయం నుంచి పీ4పై జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నంద్యాల కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, జిల్లాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ.... నంద్యాల జిల్లాలో పేదరిక నిర్మూలనకు సంపన్నులందరూ ముందుకు వచ్చి బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలన్నారు. నంద్యాల జిల్లాలో చాలామంది సంపన్నులు ఉన్నారని వారందరూ ముందుకు వచ్చి జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని అధిగమించేందుకు కృషి చేయాలన్నారు. పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతోందని, పేద కుటుంబాల సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని దీనిని విజయవంతం చేసేందుకు అత్యుత్తమ విధానాలను జిల్లా అంతట అమలు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలో కార్పొరేట్ సంస్థలు కూడా కలిసి వచ్చేలా చూడాలన్నారు. అధికారులు గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ ప్రాంతానికి చెందిన ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలన్నారు. బంగారు కుటుంబాల అత్యంత ప్రాధాన్యతలపై చేపట్టిన సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో బంగారు కుటుంబాలు, మార్గదర్శుల వివరాలు సరిగ్గా నమోదు చేసినప్పుడే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఆగస్ట్ 15 నాటికి జిల్లాలో బంగారు కుటుంబాలను ‘మార్గదర్శులు’ దత్తత తీసుకునే కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సంకల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడం జరిగిందని ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రివర్యులను ఆదర్శంగా తీసుకొని జిల్లాలోని సంపన్నులందరు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇకనుంచి అధికారులు పి-4, కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకొని జిల్లాకు ఇచ్చిన లక్ష్యాన్ని అధిగమించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా పి 4, లక్షసాధన కొరకు అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.

### ముందుకు సాగుతున్న యువత

## క్రీడల మహోత్సవం ఘనవిజయం



**ధర్మవరం పెన్ పవర్ జూలై 25 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ ఆశీస్సులతో ధర్మవరం టౌన్‌లోని ఆర్డిటి మైదానంలో నిర్వహించిన స్కూల్ టోర్నమెంట్-సీజన్ 3 కబడ్డీ మరియు క్రికెట్ ఫైనల్ పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా, విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ క్రీడా పోటీలు విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని అభివృద్ధి చేయడమే కాక, బహుముఖ ప్రతిభను ప్రదర్శించుకునే వేదికగా నిలిచాయి. ఫైనల్ పోటీలకు ముఖ్య అతిథిగా మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు హాజరై, మ్యాచ్‌లను ప్రారంభించి, విజేతలకు ట్రోఫీలు అందజేశారు. బాలికల విభాగంలో కబడ్డీలో మున్సిపల్ హై స్కూల్, కొత్తపేట విజేతగా నిలవగా, కేజీబీవీ మోటుమర్ల రన్నరప్‌గా నిలిచింది. బాలుర విభాగంలో ఎస్పీసీఎస్ రైల్వే స్కూల్, కొత్తపేట జట్టు విజేతగా, జెడ్పీహెచ్‌ఎస్ గొట్లూరు జట్టు రన్నరప్‌గా నిలిచింది. క్రికెట్ పోటీల్లో బాలికల విభాగంలో మున్సిపల్ స్కూల్ కొత్తపేట జట్టు విజేతగా, ఏపీ మోడల్ స్కూల్ రన్నరప్‌గా నిలిచింది. బాలుర విభాగంలో ఎస్పీసీఎస్ రైల్వే హై స్కూల్ విజేతగా, ఏపీ మోడల్ స్కూల్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, విద్యార్థులలో ప్రతిభ, క్రీడా నైపుణ్యాలను వెలికితీసే ఈ తరహా పోటీలు ఎంతో అవసరం. మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ గారి మార్గదర్శనంలో ధర్మవరం నియోజకవర్గంలో విద్య, క్రీడా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోంది అని పేర్కొన్నారు. క్రీడా పోటీలు విజయవంతం కావడంలో కీలకంగా వ్యవహరించిన ఉపాధ్యాయులు, సిబ్బంది, మరియు స్పాన్సర్లను ఈ సందర్భంగా శాలువాలు కప్పి సన్మానించడం జరిగింది. విద్యార్థుల కృషి, టీచర్ల నిబద్ధత, సంఘటిత సహకారం ఈ టోర్నమెంట్‌ను ఘనవిజయంగా నిలిపిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు గొట్లూరు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షుడు ఆకులేటి భాస్కర్, బీజేపీ నాయకులు బిల్లే శ్రీనివాస్, పోతుకుంట రాజు, జూటూరు వెంకటేష్, పోతులనగేపల్లి లక్ష్మీనారాయణ, మరియు తదితరులు పాల్గొన్నారు.

**క్రీడల విజయవిజయం : మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ ఆశీస్సులతో ధర్మవరం టౌన్‌లోని ఆర్డిటి మైదానంలో నిర్వహించిన స్కూల్ టోర్నమెంట్-సీజన్3 కబడ్డీ మరియు క్రికెట్ ఫైనల్ పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా, విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ క్రీడా పోటీలు విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని అభివృద్ధి చేయడమే కాక, బహుముఖ ప్రతిభను ప్రదర్శించుకునే వేదికగా నిలిచాయి. ఫైనల్ పోటీలకు ముఖ్య అతిథిగా మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు హాజరై, మ్యాచ్‌లను ప్రారంభించి, విజేతలకు ట్రోఫీలు అందజేశారు. బాలికల విభాగంలో కబడ్డీలో మున్సిపల్ హై స్కూల్, కొత్తపేట విజేతగా నిలవగా, కేజీబీవీ మోటుమర్ల రన్నరప్‌గా నిలిచింది. బాలుర విభాగంలో ఎస్పీసీఎస్ రైల్వే స్కూల్, కొత్తపేట జట్టు విజేతగా, జెడ్పీహెచ్‌ఎస్ గొట్లూరు జట్టు రన్నరప్‌గా నిలిచింది. క్రికెట్ పోటీల్లో బాలికల విభాగంలో మున్సిపల్ స్కూల్ కొత్తపేట జట్టు విజేతగా, ఏపీ మోడల్ స్కూల్ రన్నరప్‌గా నిలిచింది. బాలుర విభాగంలో ఎస్పీసీఎస్ రైల్వే హై స్కూల్ విజేతగా, ఏపీ మోడల్ స్కూల్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, విద్యార్థులలో ప్రతిభ, క్రీడా నైపుణ్యాలను వెలికితీసే ఈ తరహా పోటీలు ఎంతో అవసరం. మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ గారి మార్గదర్శనంలో ధర్మవరం నియోజకవర్గంలో విద్య, క్రీడా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోంది అని పేర్కొన్నారు. క్రీడా పోటీలు విజయవంతం కావడంలో కీలకంగా వ్యవహరించిన ఉపాధ్యాయులు, సిబ్బంది, మరియు స్పాన్సర్లను ఈ సందర్భంగా శాలువాలు కప్పి సన్మానించడం జరిగింది. విద్యార్థుల కృషి, టీచర్ల నిబద్ధత, సంఘటిత సహకారం ఈ టోర్నమెంట్‌ను ఘనవిజయంగా నిలిపిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు గొట్లూరు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షుడు ఆకులేటి భాస్కర్, బీజేపీ నాయకులు బిల్లే శ్రీనివాస్, పోతుకుంట రాజు, జూటూరు వెంకటేష్, పోతులనగేపల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయండి : ఆర్ఎస్‌యు







**అన్నమయ్య పెన్ పవర్ జులై 25 :** అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరులో నేడు శుక్రవారం దిగ్విజయంగా రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆర్ఎస్‌యు 11వ జిల్లా మహాసభలు స్థానిక ఏపీ ఎన్జీవో హోంలో జరిగాయి. ఈ సందర్భంగా మహాసభలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన హ్యాపీ కిడ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ఎస్‌యు విద్యార్థి సంఘం రాజకీయ పార్టీకి సంబంధం లేకుండా గత 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ప్రతినిధులందరూ ఒక భగత్ సింగ్ లా విద్యార్థుల సమస్యలు అవగాహన చేసుకుని, పరిష్కార సాధన కోసం పోరాడాలన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్లు రూపాయలు బకాయిలను వెంటనే విడుదలచెయ్యాలి. దీనివల్ల విద్యార్థులు డిగ్రీ ,ఇంజనీరింగ్ ,పీజీ పూర్తి చేసుకున్న వారి సర్టిఫికెట్లు కళాశాల వారు ఇవ్వకుండా మాకు ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు మాకు జమ చేస్తేనే మీకు సర్టిఫికెట్లు అందజేస్తామని కళాశాల యాజమాన్యులు తెలియజేస్తున్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఇచ్చిన అభ్యసిస్తున్న విద్యార్థులకు మీరు కళాశాల ఫీజును కడితేనే మీకు హాల్ టికెట్లు ఇస్తామని ఒత్తిడి చేస్తున్నారు. యాజమాన్యం కూడా కళాశాలల్లో నడుపుకోవాలన్నా కూడా పాఠాలు చెప్పే అధ్యాపకులకు జీతాలు ఇవ్వాలి అలా ఉన్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి కళాశాలకు విద్యార్థులకు రావలసిన 6400 కోట్లు బకాయిలను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ. ఎస్టి. బిసి. మైనార్టీ విద్యార్థులకు మెస్ చార్జీలు ,కాస్మోటిక్ చార్జీలు, వెంటనే విడుదల చేయాలని అలాగే ఖాళీగా ఉన్న హెచ్ డబ్ల్యు ఓ. కమాటి. వంట మనిషి. పోస్టులు భర్తీ చేయాలని ఆయన అన్నారు.





ఇప్పటికే హాస్టల్ తెరిచి దాదాపు మూడు నెలలుగా వస్తా ఉన్నా కూడా కొన్ని హాస్టల్లో అయితే విద్యార్థులకు అన్నం చేసి పెట్టడానికి అర్హత కలిగిన వంట మనిషి లేకపోవడం వలన వాచ్మెన్ వంటలు చేసి విద్యార్థులకు వండి పెడతా ఉన్నటువంటి పరిస్థితి ఉమ్మడి జిల్లాలో కొన్ని హాస్టల్లో జరుగుతా ఉందని ఆయన అన్నారు. కావున ఉన్నత అధికారులు హాస్టల్ పరిశీలించి స్థానికంగా విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యల పైన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు నాయకులు గురు మోహన్, కొండయ్య, మాధవ్, చరణ్, భాష, రాఘవ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి వృధా కాకుండా పైపులు లీకేజీ అరికట్టాలి



**పలమనేరు, పెన్ పవర్ జులై 25 :** త్రాగునీటి వృధా కాకుండా పైపులు లీకేజీ అరికట్టాలని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వము మరియు జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం పారిశుధ్యం మరియు నీటిసరఫరా రోజువారీ తనిఖీలో భాగంగా ఆయన నాగమంగళం పంప్ హౌస్‌ను మరియు నీటిబోర్లలోని నీటిసామర్థ్యాన్ని,నీటి లభ్యతలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓవర్ హెడ్ ట్యాంక్ లను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని,క్లోరిన్ టెస్ట్ ను చేసి ప్రజలకు పరిశుభ్రమైన నీటిని అందించాలని సిబ్బందికి సూచించారు. జిల్లా బీసీకార్పొరేషన్ ఆధ్వర్యములో పట్టణములోని వెలుగు భవనము నందు గత మూడు నెలలుగా నిర్వహిస్తున్న టైలరింగ్ శిక్షణా యూనిట్ ను కమీషనర్ ఆకస్మికముగా తనిఖీ చేశారు.శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడి శిక్షణా విధానాన్ని పరిశీలించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ శిక్షణ మహిళల జీవనోపాదికి ఎంతో తోడ్పడు తుందని,వారి పిల్లల భవిష్యత్తు మెరుగు పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు.ఇందులో మెప్మా బాబా, సిబ్బంది పాల్గొన్నారు.

# సత్య సందులైన వ్యక్తులు సరళతతో స్వచ్ఛతతో సంతృప్తి...



**కడప పెన్ పవర్ జులై 25 :** నిన్న, వాషింగ్టన్ పోస్ట్ జర్నలిస్ట్ పుస్తక దుకాణంలోని అమ్మాయి గురించి తప్పుగా భావించడం, ఆమె రూపాన్ని బట్టి తప్పుడు నిర్ణయానికి రావడం మనం చూసాం. మరి వీరి సంభాషణ ముందుకు ఎలా కొనసాగిందో ఇప్పుడు చూద్దాం.... "మేడమ్, నిజంగా నాకు నిన్నటి వరకు 'తత్వ బోధ' ఎవరు వ్రాసారు అన్నదాని మీద ఏ ఆలోచనా లేదు, నేను కొద్ది రోజుల క్రితం ఈ విషయంపై ఒక ఉపన్యాసానికి హాజరయ్యాను. అది నన్ను బాగా ఆకట్టుకుంది. అప్పుడే ఈ విషయం గురించి మరింత తెలుసుకోవాలన్న ఒక అవగాహన వచ్చింది", అని నేను అన్నాను. "మీరు భారతీయ విద్యాభవన్ లో గోదా వెంకటేశ్వరశాస్త్రి గారి ఉపన్యాసానికి హాజరయ్యారా?" అని కలైవాణి ప్రశ్నించింది. "అమ్మో ...! నీకెలా తెలిసింది?", అని ఆశ్చర్యపోతూ అడిగాను. "ఆయన ఇలాంటి విషయాలపై క్రమం తప్పకుండా క్లాసులు తీసుకుంటారు. నిజానికి, ఇలాంటి విషయాలపై ఉపన్యాసాలు ఇవ్వడానికి, ఈ నగరంలోని అత్యుత్తమ వ్యక్తులలో ఆయన ఒకరు", అంది. నేను ఆ అమ్మాయిని కుతూహలంగా అడిగాను, "నీకు ఇలాంటి విషయాలు అంటే ఆసక్తి ఉందా?" "అవును సార్, నేను స్వామి వివేకానంద, రామకృష్ణ పరమహంసల గురించి చాలా చదివాను. 'తత్వ బోధ' నాకు చాలా ఇష్టమైన విషయం", అంది. "అంటే నువ్వు 'తత్త్వ బోధ' చదివానని చెబుతున్నావా?" అని ఆశ్చర్యంగా అడిగాను.

"దాని గురించి శివరామన్ గారు వ్రాసిన పుస్తకం చదివాను, ఒక్కసారి చదివితే, ఆ పుస్తకాన్ని ఇంక క్రిందపెట్టాలని అనిపించదు", అంది. "ఎందుకు, ఈ పుస్తకంలో ఉన్న ఆ గొప్పదనం ఏమిటి?" కుతూహలంగా అడిగాను. "తత్త్వ బోధ" గురించి మీకు తెలియదని చెప్పి, నన్ను హేళన చేస్తున్నారా సార్.." అని అమాయకంగా అడిగింది. " లేదు...నిజమే.. ఈ విషయం గురించి నాకేమీ తెలియదని నేను అంగీకరిస్తున్నాను..." అన్నాను చాలా మర్యాదగా. నా భార్య ఒక మూలన నిలబడి అంతా చూస్తూ తన సీడీ సేకరణను చూసుకుని ఆనందిస్తోంది. "సార్, నా అభిప్రాయం ప్రకారం, ఇది చదివితే మొత్తం వేదాంత సారాంశం మీకు లభిస్తుంది. పైగా ఇది చదవడం ద్వారా, ఎవరైనా సరే జీవితంలో కొంచెం నిరాడంబరంగా, సరళంగా మారతారు.. అహకారమంతా ఒక్కసారిగా మటుమాయమైపోతుందని చెప్పవచ్చు", అంది. "ఒక సాధారణమైన పుస్తకాన్ని చదవడం ద్వారా ఎవరైనా అంత వినయంగా మారగలరన్నది నిజమేనా?" ఆశ్చర్యంగా అడిగాను. " ఖచ్చితంగా, ఈ పుస్తకంలోని ప్రతీ పదంలో పూర్తిగా లీనమై చదివితే.. కానీ దీనికి చాలా విశ్వాసం, భక్తి ఉండాలి", అంది. అప్పుడే నా భార్య కూడా మా సంభాషణలో చేరి, ఆ అమ్మాయి చాలా సమర్థత గలదని, వివేకమంతమైనది అర్థం చేసుకుంది. ఆమె నాతో ఇలా చెప్పింది, "వాషింగ్టన్ పోస్ట్ కోసం మీరు ఈ అమ్మాయినే ఎందుకు ఇంటర్వ్యూ చేయకూడదు. ఎల్లప్పుడూ పారిస్ హిల్టన్ గురించే ఎందుకు ఆలోచిస్తారు?" నాకు కూడా ఆ అమ్మాయికి రుణపడినట్లుగా అనిపించింది. నేను ఆమెను ఇలా అడిగాను, "నువ్వు ఇంటర్వ్యూ కోసం కొంత సమయం కేటాయించగలవా?" దానికి మా యజమాని అనుమతి ఇవ్వాలి...అంతేకాకుండా ఇక్కడ చాలా మందికి నా సహాయం అవసరం, అందుకే నేను వెళ్ళాలి', అని ఆమె సున్నితంగా తిరస్కరించింది. "నీ పేరేమిటి?" అడిగాను. "కలైవాణి" అని బదులిచ్చింది. ఆ అమ్మాయికి తన కర్తవ్యం పట్ల ఉన్న అంకితభావం, తన పనిలో పూర్తిగా నిమగ్నమై ఉండటం చూసి, నా భార్య తన యజమానితో నేరుగా మాట్లాడడానికి ముందుకెళ్లింది.


నా భార్య యజమానితో, "సార్, ఆ అమ్మాయి, కలైవాణి...." "అవును, చాలా కష్టపడి పనిచేసే అమ్మాయి" అన్నాడు దుకాణం యజమాని. "ఈయన నా భర్త విశ్వనాథ్" అని నా భార్య నన్ను పరిచయం చేసింది. "మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది సార్', అన్నాడు. "వాషింగ్టన్ పోస్ట్ లో సీనియర్ జర్నలిస్ట్" అని నా భార్య చెప్పగానే, అది విన్న యజమాని ఒక్కసారిగా లేచి నిలబడి,"వాషింగ్టన్ పోస్టా?" అన్నాడు. "అవును సార్, నేను ఈ అమ్మాయిని ఇంటర్వ్యూ చేయాలనుకుంటున్నాను. ఆమె నైతికత నన్ను చాలా ఆకర్షించింది", అన్నాను. యజమాని ఆ అమ్మాయిని పిలిచాడు. అప్పుడు సమయం సాయంత్రం అయిదు దాటి నలభై అయిదు నిముషాలు, "కలైవాణి, వీళ్ళు అమెరికా నుండి వచ్చారు, నీతో కొంత సమయం గడపాలని అనుకుంటున్నారు. నువ్వు కేటాయించగలవా?", అని అడిగాడు. "సార్, ప్రస్తుతం దుకాణంలో చాలా మంది ఉన్నారు, వారికి నా సహాయం కావాలి. రేపు వస్తే బాగుంటుందేమో", అంది కలైవాణి చాలా సరళంగా. "ఫర్వాలేదు, నేను మళ్ళీ రేపు వస్తాను" అన్నాను. మరుసటి రోజు ఉదయం టైమ్స్ ఆఫ్ ఇండియాతో చేసుకున్న నా ఏర్పాటులన్నింటినీ వదిలి, ఆ అమ్మాయి ఇంకా వచ్చినవారితో బిజీగా ఉందో లేక ఖాళీగా ఉందేమో చూడటానికి వెళ్ళాను. నా భార్య, నేను కలైవాణి గురించి ఈ విషయాలు తెలుసుకున్నాం ... కలైవాణి సమీపంలోని ఆర్కాట్ గ్రామానికి చెందినది. ఆమెకు ఐదుగురు సోదరీమణులు ఉన్నారు. ఈమె పెద్దది. ఆమె తండ్రి మద్యానికి బానిస, కుటుంబం పట్ల ఏనాడు ఎటువంటి బాధ్యత వహించలేదు. కొన్నేళ్ల క్రితం చనిపోయాడు. ఆమె తల్లి చెన్నైలో ఒక సహాయకురాలిగా పనిచేస్తూ, రెండేళ్ల క్రితం ఈ లోకాన్ని విడిచిపెట్టి, తన ఆరుగురు కూతుళ్లను వదిలేసింది. 9వ తరగతి ఉత్తీర్ణత సాధించిన ఈ అమ్మాయి ఉద్యోగం వెతుక్కోవాలని నిర్ణయించుకుంది. ఆమెకు సాయం చేసేందుకు 'గిరి ట్రేడింగ్' ముందుకు వచ్చింది. తనతో పాటు ఐదుగురు అక్కాచెల్లెళ్లనూ తీసుకొచ్చి తనకున్న చాలీచాలని జీతంతో వాళ్లను పోషిస్తోంది. ఆమె ఐదుమంది సోదరీమణులు సమీపంలోని మునిసిపల్ పాఠశాలకు వెళతారు. ఇంటర్వ్యూలో నేను కలైవాణిని అడిగాను, "నీకు 'తత్వ బోధ' గురించి తెలుసుకోవాలనే ఆసక్తి ఎప్పుడు కలిగింది? "సర్, ఇక్కడికి వచ్చిన తర్వాత, వచ్చినవారికి సహాయం చేయడానికి మొదట ఆ విషయంపై అవగాహన, జ్ఞానాన్ని పొందడం ఉత్తమమైన మార్గం అని నేను గ్రహించాను. స్వామి వివేకానందపై ఉన్న చిన్న చిన్న పుస్తకాలు తీసుకుని చదవడం మొదలుపెట్టాను. ఈ అంశం నాకు చాలా ఆకర్షణీయంగా అనిపించింది, తమిళంలో ఇతర రచయితలు వ్రాసిన భగవద్గీత, వివేక చూడామణి వంటి ఇతర పుస్తకాలను కూడా చదవాలని నిర్ణయించుకున్నాను... తద్వారా తత్త్వ బోధపై నాకు ఆసక్తి పెరిగింది.", అని చెప్పింది. "నీ జీతం ఎంత?", మరో ప్రశ్న అడిగాను. "రూ. 2500, సార్." అంది.

" ఐదుగురు తోబుట్టువుల బాధ్యత, ఆ ఖర్చులన్నీ దీనితో నీవు భరించగలగుతున్నావా?" " లేదు సార్, అస్సలు అవట్లేదు, కానీ నా యజమాని చాలా సహాయం చేస్తున్నారు?"

" నీ జీవితలక్ష్యం ఏమిటి?"

"నా తోబుట్టువులందరూ విద్యను అభ్యసించాలని నేను కోరుకుంటున్నాను, తద్వారా వారు భవిష్యత్తులో సులభంగా ఉపాధి పొందగలుగుతారు." అప్పుడు నేను ఆమెను ఇలా అడిగాను, "నీ ఖర్చులన్నింటికీ నేను ప్రతి నెల పది వేల రూపాయలు ఇస్తే సరిపోతుందా?" "నిజానికి అది చాలా ఎక్కువ, కానీ నేను ఆ డబ్బును నా యజమాని ద్వారా మాత్రమే అంగీకరిస్తాను,"అని ఆమె చాలా ప్రశాంతంగా చెప్పింది. ఆమెతో పాటు ఆమె యజమాని వద్దకు వెళ్లి, " కలైవాణి తోబుట్టువుల చదువు సహాయార్థం మేం ప్రతి నెలా పది వేల రూపాయలు పంపాలనుకుంటున్నాం", అని చెప్పాం. యజమాని ఆశ్చర్యం నిండిన చిరునవ్వుతో, "ఆమె దానికి సర్వవిధాలా అర్హురాలు సార్, మీరు నన్ను నమ్మవచ్చు. నేను ఆమెకు నెలనెలా ఆ మొత్తం అందజేస్తాను, లేదా మీరు ఆమె పేరు మీదే ఒక ఖాతా తెరిచి నేరుగా పది వేల రూపాయలు దానికే పంపవచ్చు" అని చెప్పాడు.

టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ మేనేజర్ అయిన నా స్నేహితుడు జాన్ పాల్ కూడా అప్పుడు నాతో పాటు ఉన్నాడు. అతను కూడా ఆ అమ్మాయి ప్రతిభతో పాటు ఆమె సరళత చూసి ఆశ్చర్యపోయాడు. ఆ అమ్మాయిని ఆదుకోవాలనే మా నిర్ణయాన్ని మెచ్చుకుంటూ, "నువ్వు మంచి పని చేశావు" అన్నాడు. ఈ మంచితనం ఖచ్చితంగా అతని ద్వారా మరింత వ్యాప్తి చెందుతుందని తెలిసి నేను సంతోషించాను. నా భార్య వినమ్రంగా, "కలైవాణి వేదాంతంలో నిపుణురాలిగా మారాలని, ఆమె అమెరికాలో వేదాంతం గురించి ఉపన్యాసాలు ఇవ్వడం ప్రారంభించటానికి ఆమెకు సహాయపడాలని కర్పగాంబల్ ను నేను ప్రార్థిస్తున్నాను. ఆ ఉపన్యాసాలకు అక్కడ మనం ఏర్పాట్లు చేయవచ్చు", అని అంది. కలైవాణిని కలిసిన తర్వాత మన దేశంలోని




అంతర్గత ప్రాంతాలకు వెళితే కలైవాణి లాంటి రత్నాలు ఇంకా ఎన్ని దొరుకుతాయో అని చాలా సేపు ఆలోచిస్తూనే ఉన్నాం.. ఇలాంటి స్వచ్ఛమైన వాళ్ళు, తమ తమ నైతికతపై, కర్తవ్యాలపైనా, వారి చుట్టూఉన్న వారందరి పైనా దృష్టి సారిస్తూ, వారి ప్రయాణంలో సహాయంచేయడానికి స్వయంచాలకంగా ప్రేరేపింపబడతారు. ఆ రోజు నాలో వేరొక స్థాయిలో వినమ్రతను అనుభూతి చెందాను.

సత్యసంధులైన వ్యక్తులు వారి సరళతతో, స్వచ్ఛతతో సంతృప్తి చెందుతారు. వారు ఎవరినీ ఆకట్టుకోవడానికి ప్రయత్నించరు.

**దాజీజి**
**హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం**
**అనువాదబృందం ఆంధ్రప్రదేశ్**

## మన జీవితంలో అనుగ్రహాన్ని లేదా

# ఆశీర్వచనాలను ఎలా ఆకర్షించగలం?



**కడప పెన్ పవర్ జులై 25 :** అనుగ్రహం ఒకసారి అడవిలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. జంతువులన్నీ భయాందోళనలకు గురై అన్ని దిక్కులకు పరుగులు తీశాయి. అంతటా భీతావహ పరిస్థితి నెలకొనిఉంది.

అకస్మాత్తుగా, ఒక చిరుత తన పైన ఒక చిన్న పక్షి ఎగురుతూ ఉండడటం చూసింది. కానీ ఆ పక్షి , వ్యతిరేక దిశలో మంటలు చెలరేగుతున్న అడవి వైపుకి ఎగురుతూ ఉంది. మంటలను చూసిన తర్వాత కూడా పక్షి ఆగకుండా అటువైపుకే ఎగురుతూ వెళుతోంది.

కొన్ని క్షణాల తర్వాత, మళ్లీ చిరుత ఆ పక్షి ఎగరడం చూసింది, కానీ ఈసారి చిరుత పరిగెడుతున్న దిశలోనే అంటే మంటలకు వ్యతిరేక దిశలో ఎగురుతోంది.

మరి కొంతసేపు చిరుత ఆ పక్షి కదలికలను చాలా జాగ్రత్తగా గమనించింది. పక్షి అడవి వైపు, మళ్ళీ దాని వ్యతిరేక దిశలో పదేపదే అటు ఇటు ఎగురుతున్నట్లుగా గ్రహించింది.

ఇదంతా చూసిన చిరుతకు ఆ పక్షి ప్రవర్తన చాలా వింతగా అనిపించింది, ఆగలేక పక్షిని కారణం అడగాలని నిర్ణయించుకుంది.

చిరుత పక్షిని ఇలా అడిగింది, "నువ్వు పదే పదే ఇక్కడి నుండి అక్కడికి, అక్కడి నుండి ఇక్కడికి ఎందుకు ఎగురుతున్నావు?"

దానికి పక్షి, "నేను మొదట సరస్సు వైపుకు వెళ్లి నా ముక్కులో నీటిని నింపుకుని, ఆపై అడవి వైపుకి వెళ్లి ఆ మంటలను ఆర్పడానికి నీటిని మంటలపై జల్లుతున్నాను."

అది విని చిరుత, ఆ పరిస్థితిలో కూడా నవ్వడం ప్రారంభించింది. పక్షితో ఇలా అంది, "నీకు ఏమైనా మతి పోయిందా? నీ చిన్న ముక్కులో పట్టే ఆ కాసిని నీళ్లతో ఇంత పెద్ద మంటలను ఆర్పగలవని నువ్వు నిజంగా అనుకుంటున్నావా?"

"లేదు" అంది పక్షి. "నేను ఆ మంటలను ఆర్పలేనని నాకు తెలుసు. కానీ ఈ అడవి నా ఇల్లు. ఇది నాకు తినడానికి పండ్లు ఇస్తుంది, నా కుటుంబానికి ఆశ్రయం ఇస్తుంది. దానికొరకు నేను ఈ అడవికి చాలా ఋణపడి ఉంటాను. అడవిలోని పండ్లను, పూలను తిని, అక్కడక్కడ గింజలు పడేస్తే, ఆ విత్తనాలు అడవిని దట్టంగా మార్చడంలో, అడవిని మరింతగా విస్తరించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. నేను ఈ అడవిలో ఒక భాగం, ఈ అడవి కూడా నాలో ఒక భాగం. ఈ మంటలను ఆర్పలేనని తెలుసు, కానీ ఆ ప్రయత్నంలో నా వంతు కృషి నేను చేయాలి కదా."

చాలా మనస్ఫూర్తిగా, హృదయపూర్వకంగా పక్షి చిరుతతో మాట్లాడిన మాటలను ఆ అడవిలో నివసిస్తున్న దివ్యాత్మలన్నీ విన్నాయి. వారంతా చాలా సంతోషించారు, అడవి పట్ల పక్షికున్న అభిమానానికి, ప్రేమకు ముగ్ధులయ్యారు. వారందరూ ఒక అద్భుతాన్ని సృష్టించారు, అకస్మాత్తుగా పెద్ద భారీ వర్షం మొదలయింది. ఆ



వర్షం విధ్వంశాన్ని సృష్టిస్తున్న ఆ మంటలను ఆర్పివేసింది.

పూర్వ కాలంలో, అమ్మమ్మలు, బామ్మలు కొన్నిసార్లు ఈ కథను తమ మనవళ్లకు, మానవరాళ్లకు చెబుతూ, కథను ఈ విధంగా ముగించేవారు, "మీ జీవితంలో అద్భుతాలు జరగాలని మీరు కోరుకుంటున్నట్లయితే, ఎల్లప్పుడూ మీ వంద శాతం ఇవ్వండి". మన హృదయాలలో ప్రేమ, సున్నితత్వం, వినయం, సౌలభ్యం ఉంటే మనం మానవత్వాన్ని వేరే స్థాయికి తీసుకెళ్లగలిగేంత సృజనాత్మకంగా మారవచ్చు. మనం ఇప్పటికే అన్నింటిలో పరిపూర్ణులమని భావించినట్లయితే, మనలోని శూన్యత కఠినమైన ఆలోచనలతో నిండిపోయి ఉంటుంది, మన హృదయాలలోకి దివ్య శక్తి ప్రవేశించడానికి ఆస్కారం ఉండదు ... మనం ఎప్పటికీ అనుగ్రహాన్ని, కృపను అనుభవించలేం.

అది తలక్రిందులుగా ఉన్న కుండలా ఉంటుంది, ఆ కుండలో మనం ఏమి పోసినా కుండ ఎప్పటికీ నిండదు. వినయం మనలో ఆధ్యాత్మిక శూన్యతను సృష్టిస్తుంది, అప్పుడే మనం భగవంతుని దయను, అనుగ్రహాన్ని పొందగలం. మనిషి తనకు తానుగా ప్రేమగా మారేంత వరకు వికసించే అవకాశం ఉంటుంది. వరాల కోసం ఎదురుచూడకుండా, తానే ఒక ఆశీర్వచనం అవుతాడు. అనుగ్రహాన్ని ఆశించే బదులు, తానే కృపకు, దయకు మూలం అవుతాడు. సంక్షిప్తంగా, ఇదే ఆధ్యాత్మిక జీవిత సారాంశం.



**దాజీజి**
**హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం**
**అనువాదబృందం ఆంధ్రప్రదేశ్**

# డెడ్ బాడ్ డోర్ డెలవరీ కేసు.. ఎమ్మెల్సీ అనంతబాబుకు మరో షాక్



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబుకు మరో షాక్ తగిలింది. అనంత బాబు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసును మరో మారు విచారించాలని రాజమండ్రి ఎస్సీ, ఎస్టీ న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై స్టే విధించాలని ఎమ్మెల్సీ వేసిన పిటిషన్ ను హైకోర్టు తిరస్కరించింది. దీంతో డ్రైవర్ హత్య కేసుపై సిట్ విచారణకు ఉన్నత న్యాయస్థానం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లైంది. 2022లో జరిగిన హత్య కేసులో ఎమ్మెల్సీ అనంతబాబు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అప్పట్లో అరెస్టు అయిన అనంతబాబు ప్రస్తుతం బెయిలుపై ఉన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డ్రైవర్ హత్య కేసుపై మళ్లీ సమగ్ర విచారణకు నిర్ణయించింది. దీనిపై కోర్టు అనుమతి కోసం పిటిషన్ దాఖలు చేసింది. ప్రభుత్వ పిటిషన్ పై విచారణ జరిపిన రాజమండ్రి ఎస్సీ, ఎస్టీ కోర్టు సానుకూలంగా స్పందించింది. డ్రైవర్ హత్య కేసుపై సిట్ వేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ 90 రోజుల్లో చార్జిషీటు దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో అనంతబాబు బెయిలు రద్దు అయ్యే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. మరోవైపు ఎస్సీ, ఎస్టీ కోర్టు తీర్పుపై ఆందోళన చెందిన అనంతబాబు స్టే ఇవ్వాలంటూ హైకోర్టును ఆశ్రయించారు. అయితే రాజమండ్రి కోర్టు తీర్పుపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు అంగీకరించలేదు. ఫలితంగా ఎమ్మెల్సీ అనంతబాబు మరోమారు విచారణ ఎదుర్కోనున్నారు. గత ప్రభుత్వంలో ఈ హత్యోదంతం చోటుచేసుకోగా, బాధిత కుటుంబానికి న్యాయం జరగలేదని ప్రస్తుత కూటమి ప్రభుత్వం భావిస్తోంది. డ్రైవర్ హత్యపై పున:విచారణ చేపడతామని ఎన్నికల్లో కూటమి నేతలు హామీ ఇచ్చారు. ఆ మేరకు హతుడి తల్లి ఫిర్యాదుతో కేసును రీ ఓపెన్ చేసేందుకు చట్టబద్ధమైన చర్యలు తీసుకున్నారు. ఈ పరిణామం వైసీపీకి రాజకీయంగా ఇరకాటమే అంటున్నారు. హత్యోదంతం వెలుగుచూసిన వెంటనే వైసీపీ నుంచి అనంతబాబును సస్పెండ్ చేశారు. అయితే కొన్నాళ్లకే ఆయనను తిరిగి పార్టీలోకి తీసుకున్నారు. దీంతో అనంతబాబుపై ఉన్న కేసు వైసీపీని రాజకీయంగా డామేజ్ చేసిందనే విశ్లేషణలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో కేసును మళ్లీ విచారించాలని ప్రభుత్వం నిర్ణయించడంపై వైసీపీ స్పందన ఎలా ఉండబోతోందో చూడాల్సివుంది.

# భూమనకు మరో ఉచ్చు.. ఏం జరిగింది?




**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ నాయకుడు, తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిపై తిరుమల తిరుపతి దేవస్థానం.. ఇప్పటికే రెండు కేసులు పెట్టింది. హిందూ ధర్మాన్ని ఆయన రెచ్చగొడుతున్నారని, తిరుమల పవిత్రతకు భంగం వాటిల్లేలా చేస్తున్నారని ఒక కేసు పెట్టింది. తర్వాత.. అలిపిరిలోని గోశాలలో గోవులు చచ్చిపోతున్నాయనిరెండు మాసాల కిందట భూమన యాగీ చేశారు. దీనిపై అధికారులు తక్షణమే వివరణ ఇచ్చారు. అప్పట్లో మరో కేసు నమోదైంది. గోశాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని కేసు పెట్టారు.

ఇక, ఇప్పుడు రెవన్యూ అధికారులు రంగంలోకి దిగారు. భూమనకు ఉన్న స్థిరాస్తిలో కొంత భాగం శ్రీకాళహస్తి దేవాలయానికి చెందిన భూములు ఉన్నాయన్నది ప్రధాన ఆరోపణ. ఆయన తిరుపతిలో కొంత భూమిని కొనుగోలు చేశారు. అయితే.. దీనిలో సమీపంలోనే ఉన్న శ్రీకాళహస్తి భూములను కూడా కలుపుకొన్నారని.. తద్వారా.. దేవుడి భూములను కబ్జా చేశారని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు అందాయి. వీటిని పరిగణనలోకి తీసుకున్న రెవెన్యూ అధికారులు మంత్రి అనగాని సత్యప్రసాద్ ముందు పెట్టారు. వీటిపై విచారణ చేయించిన.. మంత్రి.. తాజాగా కేసు నమోదుకు ఆదేశాలు ఇచ్చారు. శ్రీకాళహస్తి ఆలయానికి చెందిన భూములను భూమన కబ్జా చేశారని నిర్ధారించడంతో ఆయనపై కేసు పెట్టాలని రెవెన్యూ అధి కారులను ఆదేశించారు. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారు రెండు ఎకరాల స్థలం కబ్జా కు గురైనట్టు గుర్తించామన్నారు. దీని ప్రకారం.. సదరు సర్వే నెంబర్లతో సహా.. భూమన భూమి వివరాలను పోలీసులకు అందించారు. దీనిపై కేసు నమోదు చేయనున్నట్టు తిరుపతి డీఎస్పీ తెలిపారు. అయితే.. ఇది సివిల్ కేసు కావడంతో కోర్టు కేసు నమోదు చేసే విషయంపై ఆలోచన చేస్తున్నామన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ లొల్లి.. రేవంత్ పై మంత్రులు ఢిల్లీలో ఫిర్యాదులు : కౌశిక్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాజకీయాల్లో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మరోసారి ప్రకంపనలు సృష్టిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డి ఇష్టానుసారం మాట్లాడితే, ఆయన ఎవరెవరితో తిరిగారో ఆ 16 మంది పేర్లు బయటపెడతానని కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. అంతేకాదు రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్, దుబాయ్, ఢిల్లీలలో ఎక్కడెక్కడ బస చేశారో తనకు అన్నీ తెలుసని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.

**మిస్ వరల్డ్ పోటీదారుల ఫోన్ల ట్యాపింగ్?**

కౌశిక్ రెడ్డి ఆరోపణల ప్రకారం.. రేవంత్ రెడ్డి ఏకంగా మిస్ వరల్డ్ పోటీదారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ఇవి ఆరోపణలు మాత్రమే కాదని, వాస్తవాలని ఆయన నొక్కి చెప్పారు. "ఇద్దరు మంత్రులు ఈ పొట్టోడిని ఇంకా ఎన్ని రోజులు భరించాలి అని ఫోన్‌లో మాట్లాడుకున్నది రేవంత్ రెడ్డి ట్యాప్ చేసి విన్నాడు" అని కౌశిక్ రెడ్డి వెల్లడించారు. అంతేకాదు ఆ ఇద్దరు మంత్రుల్లో ఒకరిని ఇంటికి పిలిపించుకొని, తనను ఎందుకు భరించాలి అనుకుంటున్నారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారని కూడా ఆయన తెలిపారు.

**మంత్రుల నిరసన, ఢిల్లీలో లొల్లి**

రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని మంత్రులు ఆందోళన చెందుతున్నారని, అందుకే కేబినెట్ మీటింగ్‌కు హాజరవ్వకుండా ఢిల్లీలో కూర్చున్నారని పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వంలో ఉన్న తమ ఫోన్లు కూడా రేవంత్ రెడ్డి ట్యాప్ చేస్తున్నాడని మంత్రులు ఢిల్లీలో పెద్ద గొడవ చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి తెలిసి రేవంత్ రెడ్డిపై సీరియస్‌గా ఉన్నారని కౌశిక్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ఆరోపణలు తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి మలుపు తిరుగుతాయో వేచి చూడాలి. అధికార పక్షం ఈ ఆరోపణలపై ఎలా స్పందిస్తుందో ఆసక్తికరంగా మారింది.

# నెల్లిమర్లలో కొత్త రచ్చ.. జనసేన వర్సెస్ టీడీపీ.. !




**హైదరాబాద్ పెన్ పవర్:** జనసేన పార్టీ ఎమ్మెల్యే, నెల్లిమర్ల శాసనసభ్యురాలు లోకం మాధవి వ్యవహారం మరోసారి రాజకీయంగా చర్చకు వచ్చింది. గత ఎన్నికల్లో తొలిసారి విజయం సాధించిన లోకం మాధవి ఐటీ రంగంలో వ్యాపారస్తురాలన్న విషయం అందరికీ తెలిసిందే. అమెరికా సహా స్విట్జర్లాండ్, దుబాయ్ వంటి దేశాల్లో లోకం మాధవి కుటుంబం ఐటి రంగంలో వ్యాపారాలు చేస్తున్నారు. దీంతో తరచుగా ఆమె విదేశీ పర్యటనలో ఉంటున్నారు అన్నది జనసేన వర్గాల్లోనే చర్చి నడుస్తోంది. అయితే, స్థానికంగా పనులు మాత్రం ఎవరు చేయాలన్న విషయం ఆమె చెప్పకుండా విదేశాలకు వెళ్లిపోతుండడంతో టిడిపి నాయకులు జోక్యం చేసుకుంటున్నారు. తాజాగా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నెల్లిమర్ల నియోజకవర్గంలో గత 5 రోజులుగా చేపట్టారు. సహజంగా నెల్లిమర్ల నియోజకవర్గంలో టిడిపి బలంగా ఉంది. అయినప్పటికీ గత ఎన్నికల్లో జనసేనకు కేటాయించారు. అప్పట్లోనే రెండు పార్టీల మధ్య వివాదాలు రావడం, వీటిని చంద్రబాబు, నారా లోకేష్ జోక్యం చేసుకుని సరిదిద్దడం అందరికీ తెలిసిందే. అయినప్పటికీ వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఒకటికి రెండుసార్లు చర్చలు, సంప్రదింపుల ద్వారా ఇరు పార్టీల నాయకుల మధ్య ప్రశాంత వాతావరణ ఏర్పడేలాగా ప్రయత్నాలు అయితే జరిగాయి.

కానీ... ఈ ప్రయత్నాలు పెద్దగా ఫలించలేదు. ప్రస్తుతం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నెల్లి మర్ల నియోజకవర్గంలో చేపట్టడంతో లోకం మాధవి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. "నా నియోజకవర్గంలో మీరు ఎలా నిర్వహిస్తారు. ఇది మీ పార్టీ కార్యక్రమం. మాది కాదు." అంటూ ఆమె స్థానిక టిడిపి నాయకుల పై ఆగ్రహం వ్యక్తం చేయడం.. స్థానికంగా రాజకీయాలను వేడెక్కేలా చేసింది. ఈ విషయంపై మంత్రి అచ్చంనాయుడు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు. 'మన పార్టీ వాళ్లు కార్యక్రమం నిర్వహిస్తే జనసేన ఎమ్మెల్యే గా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారని, దీనిపై తనకు ఫిర్యాదులు అందాయని' ఆయన చెప్పుకొచ్చారు. అయితే ఇది అంతర్గత వ్యవహారమని, పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుందామని చంద్రబాబు సర్ది చెప్పారు. కానీ వాస్తవానికి టిడిపి నాయకులు కొన్ని కొన్ని ప్రాంతాల్లోనే పర్యటించాలని తమ తమ నియోజకవర్గాలకే పరిమితం కావాలని చంద్రబాబు ఎవరికి చెప్పలేదు. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించాలని, ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలకు వివరించాలని మాత్రమే ఆయన సూచించారు. ఈ క్రమంలోనే జనసేన ఎమ్మెల్యే ఉన్నప్పటికీ టిడిపి నాయకులు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టారు. ఇదే వివాదానికి దారి తీసింది. మరి భవిష్యత్తులో ఈ పరిణామాలు ఎటు దారితీస్తాయి? అన్నది చూడాలి.

# పోలీసు విచారణకు కోవూరు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి.. ఏం జరిగిందంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని శుక్రవారం పోలీసులు విచారించారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని అవమానించేలా అసభ్యకర వ్యాఖ్యలు చేశారని మాజీ ఎమ్మెల్యేపై పోలీసులు కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ముందస్తు బెయిలు తెచ్చుకున్న ప్రసన్నకుమార్ రెడ్డిని పోలీసులు సుమారు 3 గంటల పాటు విచారించారు. దాదాపు 40 ప్రశ్నలు అడిగిన పోలీసులు ప్రసన్నకుమార్ రెడ్డి నుంచి లిఖితపూర్వకంగా సమాధానాలు స్వీకరించారు. కొద్దిరోజుల క్రితం కోవూరులోని వైసీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడిన ప్రసన్నకుమార్ రెడ్డి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై దారుణ వ్యాఖ్యలు చేసినట్లు వీడియోలు వైరల్ అయ్యాయి. దీంతో ఆయన ఇంటిపై టీడీపీ కార్యకర్తలకు దిగారు. దీంతో మరింత ఆగ్రహం చెందిన ప్రసన్నకుమార్ రెడ్డి ఎమ్మెల్యేపై తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించారు. అయితే ఆయన వ్యాఖ్యలతో తీవ్రంగా కలత చెందిన ఎమ్మెల్యే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఫిర్యాదుతో కేసు నమోదుచేసిన పోలీసులు ప్రసన్నకుమార్ రెడ్డి అరెస్టుకు ప్రయత్నించారు. అయితే తనపై నమోదైన కేసులో అరెస్టు నుంచి రక్షించాలని నిందితుడు ప్రసన్నకుమార్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. నిందితుడిపై ఏడేళ్లలోపు శిక్ష పడే కేసులు నమోదు అవడంతో నోటీసు ఇచ్చి విచారణ జరపాలని కోర్టు ఆదేశించింది. దీంతో హైకోర్టు సూచన మేరకు ఈ రోజు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డిని పోలీసులు విచారించారు. అయితే తనపై ఫిర్యాదు చేయడాన్ని ప్రసన్నకుమార్ రెడ్డి తేలిగ్గా తీసుకున్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజమన్నారు. ఇలాంటి విషయాల్లో కేసులు పెడితే జైళ్లు, కోర్టులు సరిపోవంటూ వ్యాఖ్యానించారు.

# మనోళ్లే అయినా.. చంద్రబాబుకు ఇబ్బందే ..!



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కాంట్రాక్ట్ పనులకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు పెద్ద సమస్య ఎదురయింది. ఇప్పటివరకు రాష్ట్రంలో రహదారులు, తాగునీటి, సాగునీరు ప్రాజెక్టులకు సంబంధించి దాదాపు టిడిపికి అనుకూలంగా ఉన్నటువంటి కాంట్రాక్టర్లను ఎంపిక చేసి, వారికి ఇస్తున్నారనేది పెద్ద చర్చ. సరే ఏదైతే ఏమైంది.. ప్రజలకు పనులు కావడం ముఖ్యం. ప్రభుత్వానికి తొందరగా పనులు చేయటం ముఖ్యం. అనే ఈ కాన్సెప్ట్ ని ఎంచుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కాంట్రాక్టర్లను ప్రోత్సహిస్తున్నారు. అయితే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఒక కీలక ప్రతిపాదన అటు ముఖ్యమంత్రికి, ఇటు కాంట్రాక్టర్లకు కూడా తీవ్ర సంకటంగా మారింది. ఉదాహరణకు ప్రస్తుతం ఉన్న నిబంధనలు, నియమాలను పరిశీలిస్తే ఏదైనా ఒక రహదారిని కాంట్రాక్టర్ నిర్మిస్తే దానిని మూడు సంవత్సరాల పాటు మాత్రమే నిర్వహించాల్సి ఉంటుంది. అంటే ఆ మూడు సంవత్సరాల్లో ఏదైనా లోపాలున్న, ఆ రహదారి పాడైన, ఆ కాంట్రాక్టర్ బాధ్యత వహించాలి. ఈ మూడేళ్ల కాలంలోనే ప్రభుత్వం అతనికి చెల్లించాల్సినటువంటి మొత్తాన్ని చెల్లించేస్తుంది.

అయితే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చినటువంటి కొత్త నిబంధన ప్రకారం.. 10 సంవత్సరాల పాటు కాంట్రాక్టర్ బాధ్యత వహించాలి. అది చిన్న రహదారి అయినా పెద్ద ప్రాజెక్టు అయినా సాగునీటి ప్రాజెక్టు అయినా తాగునీటి ప్రాజెక్టు అయినా కూడా సదరు కాంట్రాక్టర్ 10 సంవత్సరాలు పాటు ఆ ప్రాజెక్టుకు బాధ్యత వహించాలి. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను తొలి ఐదు సంవత్సరాలు పాటు విడతల వారీగా ఇస్తారు. కాంట్రాక్టర్ ఖర్చు చేసే సొమ్మును కేంద్ర ప్రభుత్వం భర్తీ చేయాల్సి ఉంటుంది. ఈ నిధులు మాత్రం పది సంవత్సరాలు పాటు కొనసాగిస్తారు.

ఇది సమస్యగా మారింది. సాధారణంగా అంత సుదీర్ఘకాలం పాటు కాంట్రాక్టర్లు వేచి చూసే పరిస్థితి లేదు. ఎందుకంటే వారు కూడా అప్పులు తీసుకొచ్చి పనులు చేయిస్తారు. అలాగే కూలీలకు, సామాగ్రికి, యంత్రాలకు ఖర్చు పెడతారు. కాబట్టి అంత సుదీర్ఘకాలం పాటు ఎదురు చూసే పరిస్థితి వారికి కనిపించడం లేదు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు పదివేల కోట్ల రూపాయలకు పైగా చేపట్టాల్సిన పనులు ఆగిపోయాయి. ఇదే విషయాన్ని తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించారు. 'మన వాళ్లు కూడా రావడం లేదా' అని మంత్రుల వద్ద ఆయన ప్రశ్నించారు. దీనికి మంత్రులు కూడా రావడం లేదనే సమాధానం చెప్పారు. సుదీర్ఘ కాలం పాటు వేచి ఉండడం, వారు ఖర్చు చేసిన సొమ్మును 10 సంవత్సరాల పాటు నిలిపివేయడం వంటివి ప్రధాన సమస్యగా మారాయిని, దీంతో కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని చెప్పుకొచ్చారు. అయితే ఇది కేంద్రం పెట్టిన నిబంధన అని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేయలేదని చంద్రబాబు చెప్పుకొచ్చారు.

అయితే దీనివల్ల స్థానికంగా పనులు నిలిచిపోయే ప్రమాదం ఏర్పడడం.. మళ్లీ వచ్చే ఎన్నికల నాటికి ప్రభుత్వం సమాధానం చెప్పుకోవాల్సి రావడం వంటివి ఇబ్బందికరంగా మరనున్నాయి. దీనికి మధ్య మార్గంగా ఏం చేయాలనే దానిపై చంద్రబాబు ఆలోచన చేస్తున్నారు.

# ద్రవిడ్, కల్లిస్‌ను బీట్ చేసిన రూట్: ఇక సచిన్ ఆల్ టైమ్ రికార్డ్‌పైనే కన్ను





**హైదరాబాద్ పెన్ పవర్:** బ్రిటన్: ఇంగ్లాండ్ స్టార్ క్రికెటర్ జో రూట్ టెస్ట్ క్రికెట్‌లో తన హవా కొనసాగిస్తున్నాడు. రెడ్ బాల్ క్రికెట్‌లో వేల కొద్దీ పరుగులు చేస్తూ దిగ్గజాల రికార్డులు బద్దలు కొడుతూ ముందుకు సాగుతున్నాడు. ఈ క్రమంలోనే రూట్ మరో అరుదైన ఘనత సాధించాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యధిక పరుగులు సాధించిన మూడో బ్యాటర్?గా రికార్డ్ సృష్టించాడు. మాంచెస్టర్ వేదికగా ఇండియాతో జరుగుతోన్న నాలుగో టెస్టులో రూట్ ఈ ఘనత సాధించాడు. తద్వారా భారత మాజీ క్రికెటర్ రాహుల్ ద్రావిడ్ (13288 రన్స్), దక్షిణాఫ్రికా గ్రేట్ ఆల్ రౌండర్ జాక్వెస్ కల్లిస్ (13289) రికార్డును బద్దలు కొట్టి టెస్ట్ క్రికెట్?లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో మూడో స్థానానికి చేరుకున్నాడు. ఈ మ్యాచ్?కు ముందు టెస్టుల్లో మోస్ట్ రన్స్ చేసిన బ్యాటర్ల జాబితాలో ఈ ఇంగ్లీష్ బ్యాటర్ మూడో స్థానంలో ఉన్నాడు. రాహుల్, కల్లిస్?ను అధిగమించి మూడో స్థానానికి చేరుకోవడానికి 31 పరుగులు అవసరం కాగా మాంచెస్టర్ టెస్టులో 31 పరుగులు చేసి రాహుల్, కల్లిస్? ద్వయాన్ని బీట్ చేశాడు రూట్.

టెస్టు క్రికెట్?లో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో ఇక రూట్ కంటే సచిన్, రికీ పాటింగ్ మాత్రమే ఉన్నారు. 15921 పరుగులతో అత్యధిక టెస్ట్ రన్స్ చేసిన జాబితాలో సచిన్ టాప్ ప్లేసులో కొనసాగుతుండగా..

13378 పరుగులతో రెండో స్థానంలో ఉన్నాడు ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాటింగ్. రూట్, పాంటింగ్ మధ్య కూడా కొన్ని పరుగుల తేడా మాత్రమే ఉండటంతో ఆస్ట్రేలియా ప్లేయర్?ను కూడా ఈ సిరీస్?లోనే రూట్ అధిగమించే అవకాశం ఉంది. ఇది జరిగితే ఇక రూట్ లక్ష్యం సచిన్ ఆల్ టైమ్ రికార్డ్ పైనే.

# మైనర్‌పై అత్యాచారం.. ఆర్‌సీబీ పేసర్ యశ్ దయాళ్‌పై మరో కేసు నమోదు

- ఇటీవలే యూపీ యువతి ఫిర్యాదు మేరకు యశ్‌పై కేసు
- తాజాగా రాజస్థాన్‌కు చెందిన మరో అమ్మాయి పోలీసులకు ఫిర్యాదు
- క్రికెట్ కెరీర్ చూపిస్తానంటూ తనపై రెండేళ్లుగా అత్యాచారం చేసినట్లు ఆరోపణ
- క్రికెటర్‌పై పోక్సో కేసు నమోదు చేసిన రాజస్థాన్ పోలీసులు



**హైదరాబాద్ పెన్ పవర్:** రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) స్టార్ బౌలర్ యశ్ దయాళ్‌పై ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఓ యువతి ఫిర్యాదు నేపథ్యంలో ఇటీవల పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. పెళ్లి పేరుతో తనను మోసం చేశాడని, లైంగిక సంబంధం పెట్టుకున్నాడని యువతి తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదే కోవలో తాజాగా రాజస్థాన్‌కు చెందిన మరో అమ్మాయి అతనిపై సంచలన ఆరోపణలు చేసింది. క్రికెట్‌లో కెరీర్ చూపిస్తానని నమ్మించి రెండేళ్లుగా యశ్ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని ఆరోపించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు రాజస్థాన్ పోలీసులు ఈ పేసర్‌పై పోక్సో కేసు నమోదు చేశారు. జైపూర్‌లో ఐపీఎల్ మ్యాచ్ సందర్భంగా తొలిసారి తాను యశ్ దయాళ్‌ను కలిసినట్లు తన ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు. క్రికెట్ కెరీర్‌లో సలహాలు ఇస్తానంటూ సీతాపూరలోని ఓ హొటల్‌కు తనను పిలిచి.. అక్కడ తనపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపించింది. ఆ తర్వాత నుంచి బ్లాక్‌మెయిల్ చేస్తూ రెండేళ్ల పాటు తనపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడని తెలిపింది. లైంగిక వేధింపులు మొదలైనప్పుడు ఆ అమ్మాయి వయసు 17 ఏళ్లు కావడంతో పోక్సో చట్టం కింద యశ్ దయాళ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నేరం రుజువైతే క్రికెటర్‌కు కనీసం 10 ఏళ్లు లేకపోతే జీవిత ఖైదు పడే అవకాశం ఉంది.

# రిషభ్ పంత్ తెగువ.. 'కుంబ్లే'ను గుర్తుకుతెచ్చింది

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్‌తో మూడో టెస్టులో చేతి వేలికి గాయం.. అయినా ఆగలేదు. ఇప్పుడు నాలుగో మ్యాచ్‌లో పాదం తీవ్రంగా గాయపడింది. ఫ్రాక్చర్ అయిందని.. బ్యాటింగ్‌కు దిగడం కూడా కష్టమని తొలుత అంతా భావించారు. కానీ, వచ్చేశాడు.. హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ తెగింపును చూస్తుంటే 2002లో అనిల్ కుంబ్లే (%ూఅఞ్రీ ఖబఎఠ్రీవ%) ఫీట్‌ను చూస్తున్నట్లు ఉందని మాజీ క్రికెటర్లు పోస్టులు పెట్టారు. దీప్ దాస్ గుప్తా, యూసఫ్ పఠాన్, ఇర్ఫాన్ పఠాన్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "రిషభ్ పంత్ బ్యాటింగ్‌కు రావడం చూస్తుంటే అప్పట్లో అనిల్ కుంబ్లే తలకు కట్టుతో బౌలింగ్ వచ్చినట్లు ఉంది. పంత్ తీరు అద్భుతం" అని కామెంట్ చేశారు.



**అప్పుడు ఏమైందంటే?**

వెస్టిండీస్‌తో ఐదు టెస్టుల సిరీస్ కోసం భారత్ అక్కడికి వెళ్లింది. తొలి మ్యాచ్ డ్రా కాగా.. రెండో టెస్టులో భారత్ గెలిచింది. మూడో మ్యాచ్‌లో విండీస్ గెలిచింది. ఇక నాలుగో టెస్టు అటింగ్వా వేదికగా జరిగింది. బ్యాటింగ్‌కు అనుకూలంగా మారిన పిచ్‌పై భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 513/9 స్కోరు వద్ద డిక్లేర్డ్ చేసింది. వీవీఎస్ లక్ష్మణ్ (130), అజయ్ రాత్రా (115) సెంచరీలు సాధించగా.. రాహుల్ ద్రవిడ్ (91), వసీమ్ జాఫర్ (86) అదరగొట్టారు. అనిల్ కుంబ్లే బ్యాటింగ్ చేస్తుండగా దిల్లాన్ విసిరిన షార్ట్ పిచ్ బంతి తలకు బలంగా తాకింది. మైదానంలో కుప్పకూలిన కుంబ్లే.. కాసేపటికే బ్యాటింగ్ కొనసాగించాడు. దాదాపు 20 నిమిషాలపాటు ఆడాడు. మళ్లీ అతడు మైదానంలోకి దిగుతాడని ఎవరూ ఊహించలేదు. కానీ, తలకు కట్టుతో బౌలింగ్‌కు వచ్చాడు. 14 ఓవర్లు విసిరిన కుంబ్లే కేవలం 29 పరుగులే ఇచ్చి ఒక్క వికెట్ పడగొట్టాడు. అదీనూ డేంజరస్ బ్యాటర్ బ్రియాన్ లారాను ఎల్బీ చేయడం విశేషం. ఆ మ్యాచ్‌ను భారత్ డ్రా చేసుకుంది. కానీ, అనిల్ కుంబ్లే పోరాటం మాత్రం ఇప్పటికీ గుర్తుంది. అదేతరహాలో రిషభ్ పంత్ తెగువ మరోసారి క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తింది.

**వరుసగా గాయాలైనా..**

రిషభ్ పంత్ టెస్టుల్లో ఆడుతుంటే.. క్రీజ్‌లో నాట్యం చేస్తున్నట్లే ఉంటుందనేది అభిమానుల మాట. మైదానం నలువైపులా షాట్లు కొట్టేందుకు వినూత్నంగా ప్రయత్నిస్తాడు. అలా చేసే క్రమంలోనే 'మాంచెస్టర్' టెస్టులో గాయపడ్డాడు. క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో రివర్స్ స్వీప్ ఆడేందుకు ప్రయత్నించాడు. కానీ, వోక్స్ యార్కర్ డెలివరీ పంత్ బ్యాట్ అంచున తాకుతూ నేరుగా పాదం మీద పడింది. నొప్పితో విలవిల్లాడిపోయాడు. పాదం అంతలావున వాచిపోయింది. రక్తం కారింది. నడిచేందుకూ ఇబ్బంది పడ్డాడు. వెంటనే అతడిని గోల్ఫ్‌కార్ట్ అంబులెన్స్‌లో డగౌట్‌కు తీసుకెళ్లారు. స్కానింగ్ రిపోర్ట్ బయటకు రివీల్ అయ్యాక అతడు ఆడటం కష్టమని అంతా భావించారు. సరిగ్గా నిలబడేందుకూ ఇబ్బంది పడిన పంత్ 'అవసరమైతే బ్యాటింగ్‌కు వస్తాడు' అని బీసీసీఐ చెప్పిన కాసేపటికే క్రీజ్‌లోకి దిగాడు. బ్యాటింగ్‌కు వస్తున్నప్పుడు పంత్‌ను అభినందిస్తూ ప్రేక్షకులు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు. ఓవైపు ఇబ్బంది పడుతూనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఇంగ్లాండ్ బౌలర్లు ఏమాత్రం కనికరం లేకుండా పంత్ కాలినే టార్గెట్ చేసినా అతడు బెదరలేదు. జట్టు కోసం తానెప్పుడూ సిద్ధమని మరోసారి నిరూపించాడు.



నిక్కీ తంబోలి చీరలో మెస్మరైజ్ చేసింది

# ఎంత హైటున్న హీరో అయినా ఓకే!



లవ్ టుడే%-%తో టాలీవుడ్ కి పరిచయమైన యంగ్ బ్యూటీ ఇవానా గురించి చెప్పాల్సిన పనిలేదు. తొలి సినిమాతోనే అమ్మడు యువత అటెన్షన్ డ్రా చేసింది. యూత్ ఫుల్ లవ్ స్టోరీ తో కుర్ర కారులో క్రేజీ బ్యూటీగా మారిపోయింది. వైవిధ్యమైన హావభావాలతో ప్రేక్షకులకు దగ్గరైంది. ఇటీవలే %-%సింగిల్%-% తో తెలుగులోనూ లాంచ్ అయింది. ఈ సినిమా కూడా మంచి విజయం సాధించింది. కేతిక పాత్ర కంటే ఇవానా పాత్రకే మంచి రెస్పాన్స్ వచ్చింది. అలాగే త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో ఓ ఛాన్స్ అందు కుందనే ప్రచారం జరుగుతోంది.

సక్సెస్ పరంగా ఇవానా ట్రాక్ బాగుంది. కోలీవుడ్ తో పాటు టాలీవుడ్ లోనూ పాజిటివ్ గానే కనిపి స్తుంది. యూత్ లోనూ క్రేజీ బ్యూటీగా వైరల్ అవుతోంది. %-%సింగిల్%-% తర్వాత తెలుగులో ఫాలోయింగ్ రెట్టింపు అయింది. ఇక ఇవానా వయసు విషయానికి వస్తే అమ్మడికి 25 ఏళ్లు. అంటే స్టార్ హీరోలందరితో నటించే వయసే. 20 ఏళ్ల నటే 50-40 ఏళ్ల వయసున్న హీరోలతో రొమాన్స్ చేస్తున్నారు. కాబట్టి ఇవానికి వయసు అడ్డంకి కాదు. మరి హైట్ సంగతేంటి? అంటే అమ్మడు ఎత్తు ఐదు అడుగులే. అయినా సరే నటిగా తానెంత ఎంత పెద్ద స్టార్ అయినా....ఎంత హైట్ ఉన్నా సరే మ్యానేజ్ చేస్తానంటూ నమ్మకాన్ని వ్యక్తం చేసింది. నటికి హైట్ అన్నది పెద్ద సమస్య కాదని ధీమా వ్యక్తం చేసింది. నిజమే నిజం గా హైట్ సమస్య అయితే రష్మికా మందన్నా నేషనల్ క్రష్ అయ్యేదా? నేడు రష్మిక పాన్ ఇండియా క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. రష్మిక ఇవానా కంటే కాస్త పొడవు. 5.3 రష్మిక హైట్. కానీ కెమెరా యాంగిల్ లో రష్మిక కంటే ఇవానా ఎత్తుగా కనిపిస్తుంది. శరీరంలో కొన్ని రకాల మార్పులే ఇలాంటి వ్యత్యాసానికి దారి తీస్తుంటాయి? అన్నది తెలిసిందే. ప్రస్తుతం ఇవానా టాలీవుడ్ నే టార్గెట్ చేసి పనిచేస్తున్నట్లు తెలిపింది. ఇక్కడ అవకాశాలు వస్తే ఇక్కడే బిజీ అవ్వాలని కోరుకుంటుంది. నటిగా ఇవానాను ఎంచాల్సిన పనిలేదు. మంచి పెర్ఫార్మర్. యువ నాయికలకు బాగా సెట్ అవుతుంది. కెరీర్ ఇప్పుడే మొదలైంది కాబట్టి నిర్మాతలకు అందుబాటులో ఉంటుంది. మరి ఇవానా ప్రతిభను ఎంత మంది గుర్తిస్తారో చూడాలి.



బ్లాక్‌మెయిల్ ఈవెంట్‌లో చంద్రిక రవి భారతీయ వస్త్రధారణ

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com